WWW.TELUGUJYOTHIDAILY.IN
www.epapertelugujyothidaily.in
PRGI NO TGTEL/25/A2223

TJ99 అనుక్షణం జనం కోసం NEWS

# తెలుగు జ్యోతి


అనుక్షణం జనం కోసం
జాతీయ దినపత్రిక

విలేకరులు కావలెను
ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ..
అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న
తెలుగు జ్యోతి న్యూస్ తెలుగు
నపత్రికలో పనిచేయుటకు అనుభవం,
ఆసక్తి గల వారికి అవకాశం కలదు.
కలిగినవారు సంప్రంచగలరు
సెల్ : 97009 59506

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి: 02 | సంచిక: 88 | ఎడిటర్ : దువ్వల శేఖర్ యాదవ్ | శనివారం 8 ఆగస్టు 2026 | పేజీలు : 6 | వెల : 4-00

PUBLISHED FROM : HYDERABAD, CIRCULATED TO HYDERABAD, WARANGAL,NALGONDA, KHAMMAM,RANGAREDDY, KARIMNAGAR, AMARAVATI,KADAPA,SRIKAKULAM

## చేనేత రంగానికి ఎల్లప్పుడూ ప్రభుత్వ మద్దతు



- 'ఆత్మనిర్భర్ భారత్' కల సాకారానికి ఇదొక మూలస్తంభం
- సోషల్ మీడియాలో మరో కొత్త వీడియో విడుదల చేసిన మోదీ
- చేనేత దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలని పిలుపు
- దేశంలోని నేతన్నల కుటుంబాలకు మద్దతివ్వాలని సూచన
- చేనేతకు స్వాతంత్ర్య పోరాటంతో బలమైన అనుబంధం ఉంది

## ఉగ్రవాద రహిత వాతావరణంలోనే పాక్‌తో సంబంధాలు ముందుకు సాగుతాయి



- లోక్‌సభలో కేంద్రం స్పష్టం
- పుల్వామా ఉగ్రదాడి అనంతరం, పాకిస్థాన్‌కు ఇచ్చిన అత్యంత ప్రాధాన్యాన్ని భారత్ ఉపసంహరించుకుందన్న విదేశాంగ శాఖ
- పహల్గాం దాడికి బదులుగా కఠినమైన నిర్ణయాలు తీసుకుందని తెలిపిన జైశంకర్

## ఈ 20 పెట్రోల్ చాలా పెద్ద సమస్య



- ఇది ప్రజల వాహనాలను నాశనం చేస్తోంది: రాహుల్
- ఈ 20 పెట్రోల్‌కు వ్యతిరేకంగా ఆందోళనకు సిద్ధమవుతున్న కాంగ్రెస్
- వాహనాలు నాశనమవుతున్నాయని రాహుల్ మండిపాటు
- ప్రజల డబ్బును కేంద్రప్రభుత్వం లూటీ చేస్తోందని విమర్శలు



## ఈదురుగాలులతో భారీ వర్షాలు

- ఆ జిల్లాలకు భారీ వర్ష సూచన
- ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలకు భారీ వర్ష సూచన
- మూడు జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసిన వాతావరణ శాఖ
- రాష్ట్రవ్యాప్తంగా ఈదురుగాలులతో తేలికపాటి నుంచి మోస్తరు వర్షసూచన
- ఈనెల 13 తర్వాత అల్పపీడనం ఏర్పడే అవకాశం

హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంలో తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వ్షతావరణ కేంద్రం ప్రకటించింది. ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ అధికారి రాఘవేంద్రరాజు తెలిపారు. ఈ మేరకు ఆ మూడు జిల్లాలకు ఎల్లో హెచ్చరికలను జారీ చేసినట్లు పేర్కొన్నారు. తెలంగాణ, రాయలసీమ, ఉత్తర తమిళనాడు వైపుగా కన్వర్జన్స్ జోన్ ఏర్పడిందని హైదరాబాద్ - మిగతా7లో

## కృత్రిమ మేధతో జీఎస్టీ లోపాలకు

# అడ్డుకట్ట

- సీఎం రేవంత్‌రెడ్డితో భేటీలో ఆర్థికవేత్త అరవింద్ సుబ్రమణియన్
- రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని మరింత మెరుగుపరచడంపై సుదీర్ఘ చర్చ
- ఆదాయ పెంపు మార్గాలపై సీఎం, అధికారులకు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్
- సులభతర వాణిజ్యం మెరుగుపరిచేలా టెక్నాలజీ వినియోగించాలని సిఫార్సు
- బార్ అండ్ రెస్టారెంట్లలో విక్రయించే లిక్కర్‌పై వ్యాట్ విధించాలని సూచన
- వ్యాపారాలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని వెల్లడి



హైదరాబాద్

రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో కృత్రిమ మేధ (ఏఐ)ని ఉపయోగించడం ద్వారా ఖజానాకు మరింత ఊతం తీసుకురావచ్చని ప్రముఖ ఆర్థికవేత్త అరవింద్ సుబ్రమణియన్ సూచించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని మరింత మెరుగుపర్చేందుకు ఏఐ ఆధారిత సమాచారంతో వస్తు సేవల పన్ను (జీఎస్టీ) రాబడులను ప్రణాళికాబద్ధంగా ముందుకు తీసుకెళ్లేలా సులభతర వ్యవస్థను తీసుకురానున్నట్లు ఆయన వెల్లడించారు. మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ (ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీ)లోని బోధి పెవిలియన్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో శుక్రవారం సాయంత్రం అరవింద్ సుబ్రమణియన్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బలోపేతంపై - మిగతా7లో



## భయపడొద్దు, నేనున్నాను

- టీఎంసీ-శివసేన రెబల్స్‌కు ప్రధాని మోదీ భరోసా
- ఎన్డీఏ కొత్త ఎంపీలతో ప్రధాని మోదీ బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్
- టీఎంసీ, శివసేన రెబల్ ఎంపీలకు అభయమిచ్చిన ప్రధాని
- "ఆందోళన వద్దు, నేను మీతో ఉన్నాను" అంటూ భరోసా
- పార్లమెంటు కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొనాలని ఎంపీలకు సూచన




## ప్రశాంత్ కిశోర్‌తో డిప్యూటీ సీఎం సునేత్ర పవార్ భేటీ

- ప్రశాంత్ కిశోర్‌తో భేటీ అయిన మహారాష్ట్ర డిప్యూటీ సీఎం సునేత్ర పవార్
- ముంబైలోని ఆమె నివాసంలో గంటలపాటు సాగిన రహస్య చర్చలు
- కూటమిలో చీలికలు తెచ్చే పనులు చేయవద్దని బీజేపీ నేత హెచ్చరిక
- పార్టీ బలోపేతం కోసమే భేటీ అని స్పష్టం చేసిన ఎన్సీపీ వర్గాలు

## అన్ని ప్రైవేటు స్కూల్స్ ఫీజుల వివరాలను డిస్‌ప్లే చేయాల్సిందే

- అన్ని ప్రైవేట్, అన్ ఎయిడెడ్ స్కూళ్లకు పాఠశాల విద్యాశాఖ కీలక ఉత్తర్వులు
- స్కూల్ నోటీస్ బోర్డు, వెబ్‌సైట్‌లో ఫీజుల వివరాలు డిస్‌ప్లే చేయాలని ఆదేశం
- నిబంధనలు పాటించని స్కూళ్లకు షోకాజ్ నోటీసులు
- ఫీజుల వివరాలు డిస్‌ప్లే చేయని వారిపై చర్యలు




హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంలోని ప్రైవేట్ పాఠశాలల ఫీజుల వ్యవహారంలో పారదర్శకత తీసుకురావడానికి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించిన తరగతి వారీ ఫీజుల వివరాలను ప్రతి ప్రైవేట్ పాఠశాల నోటీసు బోర్డు, పాఠశాల వెబ్‌సైట్‌తో పాటు రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ పోర్టల్లో తప్పనిసరిగా అప్‌లోడ్ చేయాలని పాఠశాల విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది. ఫీజులను ఎలా - మిగతా7లో

## వరి వద్దు..

# ప్రత్యామ్నాయ పంటలే మేలు

- జిల్లా నీటిపారుదల సలహా మండళ్ల పునరుద్ధరణ
- ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం
- మంత్రులు ఉత్తమ్, తుమ్మల, జూపల్లి ఉన్నతస్థాయి సమీక్ష
- అధిక నీటి అవసరమున్న పంటలను రైతులు సాగు చేయవద్దు
- ప్రతి పంట కాలానికి ముందు, పంట సీజన్‌లో ఈ మండళ్లు తప్పనిసరిగా సమావేశం కావాలి



హైదరాబాద్

ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో రైతుల ప్రయోజనాల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ జిల్లా నీటిపారుదల సలహా మండళ్లను తక్షణమే పునరుద్ధరించాలనిరాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం రాష్ట్ర కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, అటవీ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, ఉన్నతాధికారులతో కలిసి ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా - మిగతా7లో



## ఎఫ్‌సీఆర్ఏ బిల్లు మా అంతర్గత విషయం

- అమెరికాకు భారత్ గట్టి కౌంటర్
- ఎఫ్‌సీఆర్ఏ సవరణ బిల్లుపై అమెరికా ఎంపీ వ్యాఖ్యలను ఖండించిన భారత్
- ఇది పూర్తిగా తమ అంతర్గత వ్యవహారమని స్పష్టం చేసిన విదేశాంగ శాఖ
- విదేశీ నిధుల నియంత్రణపై అమెరికాలోనూ చట్టాలున్నాయని వెల్లడి

తెలుగు జ్యోతి
అనుక్షణం జనం కోసం జాతీయ దినపత్రిక


# ఉజ్జ్వల్ రికవరీ అండ్ రిహాబిలిటేషన్ సెంటర్ ఘన ప్రారంభోత్సవం





**తెలుగు జ్యోతి ఆగస్టు 7 హైదరాబాద్:**

ఉజ్జ్వల్ రికవరీ అండ్ రిహాబిలిటేషన్ సెంటర్ ఘనంగా ప్రారంభమైంది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మాజీ మంత్రి శ్రీ దానం నాగేందర్, హిమాయత్‌నగర్ జీహెచ్ఎంసీ కార్పొరేటర్ శ్రీ మహాలక్ష్మి రమణ గౌడ్, శ్రీ బషీర్ హుస్సేన్, పాస్టర్ సామ్ అబ్రహాం, పాస్టర్ కె. ఎం. రావు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభోత్సవాన్ని శోభాయమానం చేశారు. ఈ సంస్థను సీనియర్ కన్సల్టెంట్ జనరల్ ఫిజీషియన్ డా. కె. ఎస్. మొయినుద్దీన్ మరియు సీనియర్ కన్సల్టెంట్ నెఫ్రాలజిస్ట్ డా. సురేష్ కుమార్ సమాజానికి అత్యుత్తమ రికవరీ మరియు పునరావాస సేవలను అందించాలనే మహత్తర లక్ష్యంతో స్థాపించారు. ఈ సందర్భంగా మాట్లాడిన డా. కె. ఎస్. మొయినుద్దీన్ మాట్లాడుతూ, అనారోగ్యం లేదా దీర్ఘకాలిక వైద్య చికిత్స అనంతరం రోగులు తిరిగి సాధారణ జీవితంలోకి రావడానికి రిహాబిలిటేషన్ సెంటర్ల పాత్ర ఎంతో కీలకమని వివరించారు. శారీరక, మానసిక మరియు సామాజిక పరంగా రోగులు సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందేందుకు ఇటువంటి కేంద్రాలు ఎంతో అవసరమని ఆయన తెలిపారు. ఉజ్జ్వల్ రికవరీ అండ్ రిహాబిలిటేషన్ సెంటర్ ద్వారా నాణ్యమైన, కరుణతో కూడిన వైద్య సేవలను అందించేందుకు కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు. ముఖ్య అతిథులు ఈ కేంద్రం స్థాపన వెనుక ఉన్న సేవా దృక్పథాన్ని అభినందిస్తూ, సమాజానికి ఇది ఎంతో ఉపయోగకరంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి వైద్యులు, ప్రజాప్రతి నిధులు, సామాజిక ప్రముఖులు, శ్రేయోభిలాషులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సెయింట్ పీటర్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా “ఓరియంటేషన్ డే” వేడుకలు

**తెలుగు జ్యోతి తేదీ: ఆగస్టు 7, 2026**

సెయింట్ పీటర్స్ ఇంజనీరింగ్ కళాశాల ఈరోజు, ఆగస్టు 7, 2026న కొత్తగా చేరిన ఇంజనీరింగ్ విద్యార్థులను “ఓరియంటేషన్ డే” కార్యక్రమంతో ఘనంగా ఆహ్వానించింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ విద్యావేత్తలు మరియు సంస్థాధిపతులు పాల్గొని, కొత్త విద్యార్థులకు వారి విద్యాపరమైన మరియు వృత్తిపరమైన ప్రయాణానికి వ్యూహాత్మక మార్గదర్శకత్వాన్ని అందించారు.




**పారిశ్రామిక నాయకులు: వ్యవస్థాపకత మరియు నిరంతర అభ్యాసంపై ప్రాధాన్యత**

ఈ వేడుకలో ప్రఖ్యాత ఐటీ నాయకుడు మరియు వ్యవస్థాపకుడు శ్రీ జీ.ూా. చౌదరి గారు మరియు ప్రొఫెసర్ కామాక్షి ప్రసాద్ గారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. సభను ఉద్దేశించి ప్రసంగించిన వారు, వేగంగా మారుతున్న ప్రపంచ మార్కెట్ గురించి లోతైన అంతర్దృష్టులను పంచుకున్నారు. విద్యతో పాటు బలమైన వ్యవస్థాపక మరియు నిర్వహణ నైపుణ్యాలను పెంపొందించుకోవడం యొక్క ఆవశ్యకతను వారు నొక్కి చెప్పారు. ఆధునిక పరిశ్రమల్లో రాణించడానికి నిరంతర అభ్యాసమే కీలకమని, చురుగ్గా నైపుణ్యాలను నేర్చుకోవాలని నూతన విద్యార్థులకు వారు సూచించారు.

**సాంకేతిక వివరణ**

ఫ్రెష్‌మెన్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డా. ఎ. మురళి గారు, ప్రిన్సిపల్ డా. ఖ. వెంకట రావు గారు మరియు అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ శ్రీ ౧. అనురాగ్ రెడ్డి గారు కళాశాలలోని అధునాతన విద్యా కార్యక్రమాల గురించి వివరించారు. నాయకత్వ బృందం ప్రాథమిక సాంకేతిక నైపుణ్యాలను త్వరగా నేర్చుకోవడం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. కృత్రిమ మేధస్సు (ూా×) ఆధిపత్యం కలిగిన ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో విద్యార్థులు ఎలా రాణించవచ్చు, ఆవిష్కరణలు చేయవచ్చు అనే దానిపై ఆచరణాత్మక సలహాలు అందించారు.

**నిర్వహణ వర్గం ప్రసంగం**

శాంత ఎడ్యుకేషనల్ సొసైటీ ఉపాధ్యక్షురాలు శ్రీమతి ౧. సరోజ రెడ్డి గారు మరియు కార్యదర్శి ఢ కరస్పాండెంట్ శ్రీ ౧. ఎ. రెడ్డి గారు నిర్వహణ తరపున మాట్లాడుతూ, సంస్థ యొక్క సమగ్ర విద్య పట్ల ఉన్న నిబద్ధతను నొక్కి చెప్పారు. బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని, నైతిక విలువలను ఆచరించాలని, వ్యక్తిగత నిజాయితీని కాపాడుకోవాలని మరియు సహచరులకు అండగా నిలవాలని కొత్త బ్యాచ్‌కు సూచించారు. దీర్ఘకాలిక వృత్తిపరమైన విజయానికి మానసిక, భావోద్వేగ మరియు శారీరక శ్రేయస్సు దృఢమైన పునాది అని నిర్వహణ స్పష్టం చేసింది. కార్యక్రమం చివర్లో జరిగిన ఇంటరాక్టివ్ ఓరియంటేషన్ సెషన్‌తో 2026 కొత్త బ్యాచ్ విద్యార్థులు తమ భవిష్యత్ ఇంజనీరింగ్ ప్రయత్నాలకు స్ఫూర్తి మరియు సన్నద్ధతతో ముందుకు సాగారు.

# కరాటే పతక విజేతలకు ఘనంగా సన్మానించిన బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు శివరాజ్ పాటిల్.



క్రీడాకారులకు ఎల్లప్పుడు అండగా ఉంటాం సదాశివపేట మాజీ మున్సిపల్ చైర్మన్ అపర్ణ శివరాజ్ పాటిల్.

**తెలుగు జ్యోతి దినపత్రిక 7 ఆగస్టు సంగారెడ్డి ప్రతినిధి, డీ ప్రేమ్.**

సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణం లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో కరాటే ఛాంపియన్షిప్ లో పథకాలు సాధించిన 7 గోల్డ్, 8 సిల్వర్, 5 రజిత పథ కాలు మొత్తం 17 పథకాలు సాధించిన విద్యార్థులకు మెడల్స్ బహుకణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈమధ్య హైదరాబాద్ లో రాష్ట్రస్థాయి కరాటే ఛాంపియన్షిప్ పోటీలో ప్రతిభ కనబరిచి పథకాలు సాధించిన వారికి, ఈరోజు సదాశివపేట పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సన్మాన కార్యక్రమం నిర్వహించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు శివరాజ్ పాటిల్. విజేతలకు మెడల్స్ అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కరాటే ఛాంపియన్ లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పథకాలు సాధించిన విద్యార్థులు సదాశివపేట పట్టణానికి ఈ ప్రాంతానికి గర్వకారణం అని అన్నారు. కరాటే కేవలం ఆత్మ రక్షణ మాత్రమే కాకుండా క్రమశిక్షణ ,ఆత్మ స్థైర్యం , ఆత్మవిశ్వాసం పెంపొందించే గొప్ప క్రీడా అని పేర్కొన్నారు. విద్యార్థుల విజయానికి వారి కఠిన శ్రమతో పాటు కోచ్ లా అంకితభావం, తల్లిదండ్రుల ప్రోత్సాహం ప్రధాన కారణమని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులను తీర్చిదిద్దడంలో విశేష కృషిచేసిన ముజీబ్ మాస్టర్ తో పాటు అన్ని కోచ్ లను అభినందించారు. చదువుతోపాటు క్రీడల్లో ను రాణించినప్పుడే విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఆయన క్రీడాకారులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడం, వాడిని ప్రోత్సహించడం కోసం తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. పథక విజేతలు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి రాష్ట్రానికి దేశానికి మరింత పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు విద్యాసాగర్ రెడ్డి, ఇంద్రమోహన్ గౌడ్ ,బి ఆర్ ఎస్ నాయకులు సత్యనారాయణ, విజయ్ కుమార్, షఫీ మాస్టర్, మహబూబ్ మాస్టర్ ,ముజీబ్ మాస్టర్ ,మన్సూర్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అనిల్, ఇస్మాయిల్, యూసుఫ్, వినోద్ విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతి నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొమ్మ వెంకటేశ్వర రెడ్డి జన్మదిన వేడుకలు









**నిజాంపేట్ తెలుగు జ్యోతి ప్రతినిధి ఆగస్టు 7**

ప్రగతి నగర్ 276వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, పునర్జన్ ఫౌండేషన్ చైర్మన్ బొమ్ము వెంకటేశ్వర్ రెడ్డి (తాతిరెడ్డి) పుట్టినరోజు వేడుకలు ప్రగతి నగర్ ఏనుగుల బొమ్మ చౌరస్తా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. హనుమాన్ టెంపుల్ ఆలయ పూజారి వేదమంత్రాలతో ఆశీర్వచనం చేసి స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. జన్మదిన వేడుకలలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి , మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి, గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు చిట్ల దివాకర్,కొలన్ వీరేందర్ రెడ్డి నిజాంపేట్ సర్కిల్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, పాల్గొని సత్కరించి కేక చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బొమ్ము వెంకటేశ్వర్ రెడ్డి (తాతరెడ్డి)కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి వారు నిండు నూరేళు ఆయురారోగ్యాలతో ఉంటూ ప్రజలకు మరెన్నో సేవలు చేయాలన్నారు . రాబోవు కాలంలో మరిన్ని పదవులు సాధించి ప్రజలకు సేవ చేయాలన్నారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్నదానం చేశారు.

బొమ్ము వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ నా పుట్టినరోజు సందర్భంగా నన్ను ప్రత్యక్షంగా పరోక్షంగా సోషల్ మీడియా ద్వారా ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు . స్టేట్ మాజీ జనరల్ సెక్రటరీ షేక్ రఫియా బేగం, మహిళా అధ్యక్షురాలు ఇందిరా , డివిజన్ అధ్యక్షులు కొలన్ జీవన్ రెడ్డి, వరగాని వాసు, కోటపాటి మురళి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మేడా శ్రీనివాస్, ఆలేటి శ్రీనివాస్, మద్ది నారాయణరెడ్డి, సురేందర్ యాదవ్, రమేష్, బొప్పన టాగూర్, గూడూరు మురళి కృష్ణ, జగ్గా మధుసూదన్ రెడ్డి, రఫత్, ప్రశాంత్ రెడ్డి, ఆదిరెడ్డి, దాసరి మహేష్, మురళి, భాస్కర్ రెడ్డి, ఏవి రెడ్డి, నాగరాజ్ చౌదరి, శివ పుచ్చకాయల ,హరీష్ తదితరులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.







తెలుగు జ్యోతి
అనుక్షణం జనం కోసం జాతీయ దినపత్రిక



# కొత్తూరు మున్సిపాలిటీ ఇండియన్ ఆయిల్ ప్లాంట్ వద్ద మాక్ డ్రిల్

**ఆయుధాలతో భద్రతా సిబ్బంది మోహరింపుతో కలకలం**
**పుకార్లు నమ్మొద్దు.. ప్రజలకు పోలీసుల**

షాద్‌నగర్, ఆగస్టు 7 (తెలుగు జ్యోతి న్యూస్):

ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ గ్యాస్ బాట్లింగ్ ప్లాంట్ వద్ద శుక్రవారం ఆకస్మిక భద్రతా మాక్ డ్రిల్ నిర్వహించారు. అత్యవసర పరిస్థితుల్లో పోలీసులు, భద్రతా బలగాలు ఎంత వేగంగా స్పందిస్తాయి? భద్రతా ఏర్పాట్లు ఏ విధంగా అమలు చేయాలి? అనే అంశాలను పరిశీలించేందుకు ఈ కసరత్తు చేపట్టారు. ఉగ్రవాదుల దాడులు, అగ్నిప్రమాదాలు లేదా ఇతర విపత్తులు సంభవించిన సమయంలో తీసుకోవాల్సిన చర్యలపై భద్రతా సిబ్బంది మాక్ డ్రిల్ ద్వారా ముందస్తు సన్నద్ధతను పరీక్షించారు. ప్లాంట్ ప్రధాన ద్వారం, పరిసర ప్రాంతాల్లో ఆయుధాలతో భద్రతా సిబ్బంది మోహరించడంతో స్థానికంగా కొంత ఉత్కంఠ నెలకొంది. ఈ దృశ్యాలను చూసిన కొందరు సామాజిక మాధ్యమాల్లో "ప్లాంట్ వద్దకు ఉగ్రవాదులు వచ్చారు" అంటూ పుకార్లు వ్యాప్తి చేశారు.



దీంతో విషయం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. అయితే ప్లాంట్ వద్ద ఎలాంటి ఉగ్రవాదుల దాడి జరగలేదని, ఇది కేవలం ముందస్తు భద్రతా సన్నద్ధతలో భాగంగా నిర్వహించిన మాక్ డ్రిల్ మాత్రమేనని పోలీసులు, భద్రతా అధికారులు స్పష్టం చేశారు. పుకార్లను నమ్మొద్దు ప్లాంట్ వద్ద పరిస్థితి పూర్తిగా అదుపులోనే ఉందని అధికారులు తెలిపారు. ప్రజలు ఎలాంటి



భయాందోళనలకు గురికావాల్సిన అవసరం లేదని, సామాజిక మాధ్యమాల్లో వచ్చే నిర్ధారణ లేని వార్తలను నమ్మవద్దని, వాటిని ఇతరులకు పంపించవద్దని పోలీసులు సూచించారు. అత్యవసర పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ఇటువంటి మాక్ డ్రిల్స్ నిర్వహించడం సాధారణ ప్రక్రియలో భాగమేనని అధికారులు పేర్కొన్నారు.

# సంగారెడ్డి పెప్సీ,( వి బి ఎల్) పరిశ్రమలో ( హె చ్ఎం ఎస్ ) పై 37 ఓట్ల భారీ మెజార్టీ మోగించిన సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు.




తెలుగు జ్యోతి దినపత్రిక ఏడు జూలై సంగారెడ్డి ప్రతినిధి, డీ ప్రేమ్.

సంగారెడ్డి జిల్లా, సంగారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని పోతిరెడ్డిపల్లి లో గల వరుణ్ బేవరేజర్ పరిశ్రమ కార్మిక సంఘం ఎన్నికల్లో సిఐటియు విజయం సాధించింది.



సిఐటియు తరపున రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు, హెచ్ ఎం ఎస్ తరపున రాష్ట్ర నాయకులు మంద సదానందం గౌడ్ పోటీ చేయగా, మొత్తం ఒక వంద191 ఓట్లు పోలయ్యాయి. ఇందులో సిఐటియుకు 114, హెచ్ ఎం ఎస్ కు ,71 ఓట్లు రావడంతో సిఐటియు కార్మిక సంఘం 37 ఓట్ల మెజార్టీతో గెలుపొందింది అని ప్రకటించారు. సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు మాట్లాడుతూ పెప్సీ బ్యారేజెస్(ఎదీూ )పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులు మాపై నమ్మకం ఉంచి మమ్మల్ని గెలిపించినందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. మీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిరంతరం మీ సంక్షేమం కోసం ,మీ అభివృద్ధి కోసం మీకు రావాల్సిన బెనిఫిట్స్ కోసం కంపెనీ యాజమాన్యంతో చర్చలు జరిపి సాధిస్తామని తెలియజేశారు. సిఐటియు కార్మిక నాయకులు, పరిశ్రమలో పనిచేసే కార్మికులు, ఉద్యోగస్తులు ఆనందంతో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు, సిఐటియు నాయకులు బీరం మల్లేశం, కే రాజయ్య,సాయిలు, జయరాజ్ ,మాణిక్, యాదగిరి, తదితర సిఐటియు సిపిఎం నాయకులు పాల్గొన్నారు.

# దక్షిణ కొరియాలో మత స్వేచ్ఛకు ముప్పు: అంతర్జాతీయ ఆందోళన

**మాన్-హీ నిర్బంధాన్ని పునఃసమీక్షించాలని డిమాండ్**
**మైనారిటీ మతాల హక్కులను పరిరక్షించాలని హైదరాబాద్‌లో సంఘీభావ సమావేశం**

హైదరాబాద్, ఆగస్టు 7(తెలుగు జ్యోతి ప్రతినిధి)

దక్షిణ కొరియాలో మత స్వేచ్ఛ, భావప్రకటనా స్వేచ్ఛలపై ఆందోళన వ్యక్తం చేస్తూ హైదరాబాద్‌లో న్యాయ నిపుణులు, మానవ హక్కుల కార్యకర్తలు, పౌర సమాజ ప్రతినిధులు సంఘీభావ సమావేశం నిర్వహించారు. దక్షిణ కొరియాలోని సియోల్‌లోనూ పలు అంతర్జాతీయ మానవ హక్కుల సంస్థలు ఇదే అంశంపై సంయుక్తంగా మీడియా సమావేశం నిర్వహించాయి.

'హ్యూమన్ రైట్స్ విత్‌ఔట్ ఫ్రంటియర్స్' (HRW F), 'సెస్నూర్స్' (CESNUR), 'కాప్ ఎల్ సీ' (CAP LC), 'ఫోరెఫ్' (FOREF) తదితర సంస్థల ప్రతినిధులు సియోల్ సమావేశంలో పాల్గొని దక్షిణ కొరియాలో మైనారిటీ మత సమాజాల పట్ల అనుసరిస్తున్న విధానాలపై ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా షిన్చోన్జి చర్చ్ ఆఫ్ జీసస్ అధ్యక్షుడు లీ మాన్-హీపై విచారణకు ముందే విధించిన నిర్బంధాన్ని పునఃసమీక్షించాలని వారు డిమాండ్ చేశారు. 95 ఏళ్ల వృద్ధుడైన లీ మాన్-హీ విషయంలో మానవతా దృక్పథంతో వ్యవహరించాలని, అవసరమైతే గృహ నిర్బంధం వంటి ప్రత్యామ్నాయాలను పరిగణించాలని సూచించారు. సెస్నూర్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ మాస్సిమో ఇంట్రోవిగ్నీ మాట్లాడుతూ, ఐక్యరాజ్యసమితి మాండేలా నిబంధనల స్ఫూర్తి ప్రకారం వృద్ధుల నిర్బంధం విషయంలో ప్రత్యేక మానవతా దృక్పథం అవసరమని పేర్కొన్నారు. లీ మాన్-హీ విషయంలో నిర్బంధానికి బదులుగా తక్కువ కఠినమైన ప్రత్యామ్నాయాలను పరిశీలించాలని కోరారు. ఫోరెఫ్ ప్రతినిధి మైఖేల్ లాంగ్ హాన్స్ మాట్లాడుతూ, విచారణ ప్రారంభానికి ముందే ప్రభుత్వ ఉన్నతాధికారులు చేసే వ్యాఖ్యలు నిందితుడి నిర్దోషిత్వ సూత్రంపై ప్రభావం చూపే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. న్యాయ ప్రక్రియ నిష్పాక్షికంగా, రాజకీయ లేదా ప్రభుత్వ ఒత్తిళ్లకు అతీతంగా కొనసాగాలని కోరారు. వక్తలు లీ మాన్-హీ కొరియా యుద్ధ మాజీ సైనికుడని, ప్రపంచ శాంతి కార్యక్రమాల్లో ఆయన చేసిన కృషిని ప్రస్తావించారు. వయస్సు, ఆరోగ్య




పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఆయనపై విధించిన చర్యలను మానవతా కోణంలో పునఃసమీక్షించాలని డిమాండ్ చేశారు. HRW F, CAP LC ప్రతినిధులు మాట్లాడుతూ శాంతియుతంగా కార్యకలాపాలు నిర్వహించే మత సంస్థల హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. మత స్వేచ్ఛ, మనస్సాక్షి స్వేచ్ఛ, భావప్రకటనా స్వేచ్ఛలను అంతర్జాతీయ మానవ హక్కుల ప్రమాణాలకు అనుగుణంగా కాపాడాలని కోరారు. ఈ అంశంలో అంతర్జాతీయ పౌర మరియు రాజకీయ హక్కుల ఒప్పందం (ICCPR)లోని హక్కులను గౌరవించాల్సిన అవసరాన్ని వారు ప్రస్తావించారు. హైదరాబాద్ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన సంఘీభావ సమావేశంలో పాల్గొన్న ప్రతినిధులు సియోల్‌లో జరిగిన అంతర్జాతీయ సమావేశాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. అనంతరం నేషనల్ లా యూనివర్సిటీ ప్రొఫెసర్ వినోద్ కుమార్ ముగింపు సందేశాన్ని సభలో చదివి వినిపించారు. మత స్వేచ్ఛ, మానవ హక్కులు, నిష్పాక్షిక న్యాయ వ్యవస్థ పరిరక్షణకు మద్దతుగా సమావేశం ముగిసింది. ప్రధాన డిమాండ్లు లీ మాన్-హీ నిర్బంధాన్ని తక్షణమే పునఃసమీక్షించి, విడుదల చేయడం లేదా గృహ నిర్బంధంవం టిప్రత్యామ్నాయాన్ని కల్పించాలి. నిందితుడి నిర్దోషిత్వ సూత్రాన్ని గౌరవిస్తూ, విచారణపై ప్రభావం చూపే పక్షపాత వ్యాఖ్యలను






నివారించాలి. మైనారిటీ మత సమాజాలపై వివక్ష లేదా అణచివేతకు తావులేకుండా చర్యలు తీసుకోవాలి. మత స్వేచ్ఛ, మనస్సాక్షి స్వేచ్ఛ, భావప్రకటనా స్వేచ్ఛలను పూర్తిగా పరిరక్షించాలి. అంతర్జాతీయ మానవ హక్కుల ప్రమాణాలు, ICCPR స్ఫూర్తికి అనుగుణంగా న్యాయ ప్రక్రియ కొనసాగించాలి.

## సంగారెడ్డి లో ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం నిర్వహించారు.




తెలుగు జ్యోతి న్యూస్ 7 ఆగస్టు సంగారెడ్డి జిల్లా ప్రతినిధి,డీ ప్రేమ్.

సంగారెడ్డి జిల్లా సంగారెడ్డి పట్టణంలో జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా సంగారెడ్డి లోని ప్రభుత్వ (ఐటిఐ కళాశాల) నుంచి కలెక్టరేట్ వరకు నిర్వహించిన అండ్ లూమ్ వాక్ ర్యాలీని అడిషనల్ కలెక్టర్ పాండు జండా ఊపి ప్రారంభించారు. వారు మాట్లాడుతూ చేనేత అరంగాన్ని ప్రోత్సహించి, కార్మికుల నైపుణ్యానికి తగిన గుర్తింపు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సాయి బాష.



తెలుగు జ్యోతి న్యూస్ 7 ఆగస్టు సంగారెడ్డి ప్రతినిధి,డీ ప్రేమ్.

సంగారెడ్డి జిల్లా, సంగారెడ్డి పట్టణంలో ఈరోజు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, పార్లమెంట్ సభ్యులు, వారి పిలుపుమేరకు పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ వెంటనే ,8500/ కోట్లు విడుదల చేయాలని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాలను ముట్టడించాలని రాష్ట్రవ్యాప్తంగా పిలుపునిచ్చారు. కావున రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ కు సంగారెడ్డిలో వినతిపత్రం ఇవ్వడం కొరకై విద్యార్థులతో కలసి వెళ్దాం అనుకుంటే ముందస్తు అరెస్టులు చేయడం జరిగింది. ఇలా అరెస్టు చేయడాన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నాం , వ్యతిరేకిస్తున్నాం అన్నారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలియజేయడం ప్రభుత్వాల దృష్టికి సమస్యలను తీసుకోవడం ప్రజాస్వామ్య హక్కుగా భావించాలన్నారు.
ఈరోజు అరెస్ట్ లో భాగంగా ప్రదీప్ గౌడ్, వంశీ పటేల్, పవన్, అఖిల్, హైమద్, మహేష్ యాదవ్ పాల్గొన్నారు

## రెడ్డిపాలెం ఐమాస్ట్ లైట్లు ప్రారంభించిన మాజీ ఎంపీపీ పెన్నింటి మధుసూదన్ రెడ్డి,





మల్లాపూర్, ఆగస్టు 7 (తెలుగు జ్యోతి):

కొత్తూరు మండల పరిధిలోని మల్లాపూర్ గ్రామంలోని రెడ్డిపల్లెం కాలనీ ప్రజల చిరకాల వాంఛ నెరవేరింది. కాలనీలో రాత్రివేళ వెలుతురు సమస్యను గుర్తించిన మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి తన సొంత నిధులతో అధునాతన హైమాస్ట్ లైట్లను ఏర్పాటు చేయించారు. వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న వార్డు సభ్యురాలు దానగరి స్వాతి రాజేష్ చొరవతో ఈ పనులు చేపట్టారు. మల్లాపూర్ సర్పంచ్ నర్సింహ రెడ్డి ఆధ్వర్యంలో హైమాస్ట్ లైట్లను ఏర్పాటు చేసి ప్రజలకు అంకితం చేశారు. ప్రజల అవసరాలను గుర్తించి ప్రభుత్వ నిధుల కోసం ఎదురుచూడకుండా సొంత నిధులతో అభివృద్ధి పనులకు సహకరిస్తున్న మధుసూదన్ రెడ్డి సేవాభావాన్ని స్థానికులు అభినందించారు. హైమాస్ట్ లైట్ల ఏర్పాటుతో కాలనీలో రాత్రివేళ వెలుగులు అందుబాటులోకి రావడంతో ప్రజలకు భద్రతతో పాటు సౌకర్యం కలగనుందని తెలిపారు. ప్రజా సమస్యలపై వెంటనే స్పందిస్తూ తన వంతు సహకారం అందిస్తున్న మధుసూదన్ రెడ్డికి కాలనీ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దశరథ్ నాయక్, వార్డు సభ్యులు పవిత్ర జయేందర్ రెడ్డి, జార్జ్ రెడ్డి, సుజనమ్మ, రాజు గౌడ్, కె. రాజు, గ్రామ ప్రజలు ఏ. మరెడ్డి, టీ. జార్జి రెడ్డి, టీ. శౌరెడ్డి, రఫెల్ రెడ్డి, పాపిరెడ్డి, దయాంద్ రెడ్డి, భరత్ రెడ్డి, సి. రాజు, జోహాన్ పాల్ కీర్తి, ఇన్నర్ రెడ్డి, బాల్ రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి, రాయపు రెడ్డి, ధోరణిస్ రెడ్డి, బాలశివ రెడ్డి, అంతోని రెడ్డి, మధు చర్చి ఫాదర్, శాంతి సిస్టర్, ఇనమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఇందిరా డైరీని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలి...

**మత్తేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు..**

**చింతకాని ఖమ్మం జిల్లా ఆగస్టు 07 తెలుగు జ్యోతి ప్రతినిధి:**

చింతకాని మండల కేంద్రంలోని రైతు వేదికలో వెలుగు ఆధ్వర్యంలో, డైరీ ఏపీఎం లక్ష్మణరావు అధ్యక్షతన ఇందిరా డైరీ పథకానికి సంబంధించి మైనార్టీ లబ్ధిదారుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మత్తేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా అంబటి మాట్లాడుతూ, ఇందిరా డైరీ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క మానస పుత్రిక అని , భట్టి విక్రమార్క డిప్యూటీ స్పీకర్‌గా ఉన్న సమయంలోనే బోనకల్ మండల కేంద్రంలో ఇందిరా డైరీ కి రూపకల్పన చేశారని తెలిపారు. మహిళల ఆర్థికాభివృద్ధి, సాధికారతకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. చింతకాని మండలంలోని సుమారు 4 వేల మంది మహిళా సభ్యులకు ఇందిరా డైరీ పథకం ద్వారా సబ్సిడీపై గేదెలను అందించి, వారి ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం తోడ్పాటు అందిస్తుండటం అభినందనీయమన్నారు. ఇందిరా డైరీ ద్వారా మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించాలన్నారు. ప్రభుత్వం ద్వారా గేదెలను పొందిన డ్వాక్రా మహిళలు వాటిని విక్రయించకుండా, గేదెల ద్వారా లభించే పాల ఉత్పత్తులను విక్రయిస్తూ ఆదాయం పెంచుకోవాలని తద్వారా తమ కుటుంబాల ఆర్థిక అవసరాలను తీర్చుకోవడంతో పాటు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అన్నారు. మహిళా సాధికారతే రాష్ట్ర ప్రగతికి బలమైన పునాది అని ,మహిళల అభివృద్ధి కోసం ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ప్రతి మహిళ ఆత్మవిశ్వాసంతో ఆర్థిక స్వావలంబన దిశగా ముందుకు సాగాలని అంబటి అకాంక్షించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో అధికారులు పాడి పరిశ్రమపై అవగాహన కల్పించడంతో పాటు ఆధునిక పశుపోషణ పద్ధతులు, పశువుల ఆరోగ్య సంరక్షణ, మేత నిర్వహణ, పాల ఉత్పత్తి పెంపు తదితర అంశాలపై ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. లబ్ధిదారులు శిక్షణలో నేర్చుకున్న అంశాలను ఆచరణలో పెట్టి, పశువుల సంరక్షణలో మెరుగైన పద్ధతులను పాటిస్తూ అధిక పాల ఉత్పత్తి సాధించాలని, తద్వారా కుటుంబ ఆదాయాన్ని పెంచుకోవాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కన్నెబోయిన గోపి యదవ్, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షులు మదుపల్లి భాస్కరరావు, జిల్లా ఆత్మ కమిటీ డైరెక్టర్ కొప్పుల గోవిందరావు, వ్యవసాయ శాఖ ఏ.డీ. వాణిశ్రీ, చింతకాని వెటర్నరీ డాక్టర్ రాంజీ, నాగులవంచ వెటర్నరీ డాక్టర్ శ్రీనివాసరావు, డీఆర్‌డీఏ వెటర్నరీ అధికారి పండగ బాబు, వెటర్నరీ డాక్టర్ నరసింహ, వెలుగు సీసీలు, డ్వాక్రా గ్రూప్ సభ్యులు, ఇందిరా డైరీకి ఎంపికైన మైనార్టీ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.





# కొత్తూరులో వైభవంగా రెండో రోజు మైసమ్మ బోనాలు









భవాని నగర్ కాలనీ



**భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనాల సమర్పణ. గ్రామస్తులు**

**కొత్తూరు, ఆగస్టు 7 (తెలుగు జ్యోతి న్యూస్):**

కొత్తూరు మున్సిపాలిటీ కేంద్రంలో మైసమ్మ బోనాల ఉత్సవాలు రెండో రోజు శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. మైసమ్మ అమ్మవారి పట్ల భక్తిశ్రద్ధలతో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఉదయం నుంచే ఆలయ పరిసరాలు భక్తులతో సందడిగా మారాయి. ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు. బోనాల సందర్భంగా మహిళలు సంప్రదాయ దుస్తుల్లో బోనాలను అలంకరించి తలపై ఎత్తుకుని అమ్మవారి ఆలయానికి చేరుకున్నారు. భక్తులు మైసమ్మ అమ్మవారిని దర్శించుకుని కుటుంబ సభ్యులు సుఖసంతోషాలతో ఉండాలని, గ్రామంలో ఎలాంటి ఆపదలు, అనారోగ్యాలు లేకుండా ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలని మొక్కుకున్నారు. ఆలయ పరిసరాల్లో భక్తుల రద్దీ కనిపించింది. పోతురాజుల విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణబోనాల ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన అమ్మవారి ఊరేగింపు భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. డప్పు చప్పుళ్లు, మేళతాళాల నడుమ నిర్వహించిన ఊరేగింపులో పోతురాజులు ఉత్సాహంగా పాల్గొని సంప్రదాయ విన్యాసాలు ప్రదర్శించారు. పోతురాజుల నృత్యాలు, డప్పు వాయిద్యాల నడుమ యువత ఉత్సాహంగా పాల్గొనడంతో మున్సిపాలిటీ కేంద్రంలోని ప్రధాన వీధులు పండుగ వాతావరణాన్ని తలపించాయి. అమ్మవారి ఊరేగింపు కొనసాగే సమయంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మైసమ్మ తల్లికి జైకొట్టారు. మహిళలు భక్తిగీతాలు పాడుతూ బోనాలతో ఊరేగింపులో పాల్గొన్నారు. చిన్నారులు, యువత, మహిళలు, వృద్ధులు ఉత్సవాల్లో పాల్గొని బోనాల పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. నాయకుల పాల్గొనడంమైసమ్మ బోనాల ఉత్సవాల్లో కొత్తూరు తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ లావణ్య దేవేందర్ యాదవ్, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జే. సుదర్శన్ గౌడ్, తాజా మాజీ కౌన్సిలర్ మాదారం నరసింహ గౌడ్, తాజా మాజీ కౌన్సిలర్లు కోస్గి శ్రీనివాస్, హేమ దేవేందర్ ముదిరాజ్, అనిత శ్రీనివాస్ గౌడ్, బ్యాగరి ప్రసన్న లత యాదయ్య, జయమ్మ జనార్దన్ చారి పాల్గొన్నారు. అలాగే మాజీ ఎంపీటీసీ మాదారం అనురాధ కృష్ణ గౌడ్, మాజీ సర్పంచ్ జె. జగన్, మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు పెద్దిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, విరమోని రజిని వెంకటేష్, ఆంజనేయులు గౌడ్, నాయకులు టిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు శివ చారి, మోర ప్రభాకర్ రెడ్డి, బ్యాంకు మేనేజర్ సురేష్ బాబు, కొండ రెడ్డి విష్ణుమూర్తి, బండి కృష్ణ, కటిక రాజు, సుదర్శన్ చారి, బాలరాజ్ చారి, తేజేశ్వర్, నాట్కో విష్ణు, తదితరులు పాల్గొన్నారు.



ఆషాఢ మాసం సందర్భంగా కొత్తూరు భవాని నగర్ కాలనీ నుంచి భారీ ఎత్తున బోనంతో మైసమ్మ సమర్పించిన మహిళలు

## షాద్‌నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా ధరూర్ సతీష్ ఘనంగా సన్మానించిన చేగూర్ గ్రామ సర్పంచ్ మంకాల శ్రీశైలం, వెంకమ్మగూడ గ్రామ సర్పంచ్ గొల్లపల్లి అశోక్,



**షాద్ నగర్ ప్రతినిధి ఆగస్టు 7 (తెలుగు జ్యోతి న్యూస్):**

షాద్‌నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా నూతనంగా నియమితులైన బలిజ సతీష్ పటేల్‌కు చేగూరు గ్రామంలో ఘన సన్మానం నిర్వహించారు. చేగూరు సర్పంచ్ మంకాల శ్రీశైలం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, యువజన నాయకులు పాల్గొని నూతన డైరెక్టర్‌ను శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా బలిజ సతీష్ పటేల్ నియామకం రైతులకు మరింత సేవ చేసే అవకాశం కల్పిస్తుందని ఆకాంక్షించారు. రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, మార్కెట్ కమిటీ అభివృద్ధికి తనవంతు పాత్ర పోషించాలని వారుసూచించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దేపల్లి కుమార్ గౌడ్, సమన్వయ కమిటీ సభ్యుడు విగ్నేశ్వర్ రెడ్డి, వెంకమ్మగూడ సర్పంచ్ గొల్లపల్లి అశోక్, పీఏసీఎస్ చైర్మన్ పద్మారావు, సీనియర్ నాయకులు పసుల బుచ్చయ్య, జంగ నర్సిమ, మాజీ సర్పంచ్ కావలి కృష్ణ, అంబటి ప్రభాకర్, ఉప సర్పంచ్ ఆవుల శివశంకర్, నందిగామ గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కేశమోని రామచందర్, మేకగూడ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాయికిరణ్ రెడ్డి, సీనియర్ నాయకులు కురువ పర్వతాలు, సత్యనారాయణ రెడ్డి, దామోదర్ రెడ్డి, అనీఫ్, కె. మల్లేష్, మామిళ్లపల్లి శ్రీను, బుగ్గ రాములు, భూపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి తొట్టెల ఊరేగింపునకు చిమ్ముల గోవర్ధన్ రెడ్డికి ఆహ్వానం.



**మర్యాదపూర్వకంగా ఆహ్వానించిన టీం రావణ్ సభ్యులు.**

**తెలుగు జ్యోతి న్యూస్ 7 ఆగస్టు సంగారెడ్డి ప్రతినిధి,**

డీ .ప్రేమ్. సంగారెడ్డి జిల్లా, గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని దోమడుగులో శ్రీ నల్ల పోచమ్మ తల్లి బోనాల పండుగ సందర్భంగా నిర్వహించనున్న అమ్మవారి తొట్టెల ఊరేగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకావాలని బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు,( సి జి ఆర్ ట్రస్ట్) చైర్మన్ చిమ్మల గోవర్ధన్ రెడ్డిని టీం రావణ్ సభ్యులు మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా బోనాల పండుగను గ్రామ ప్రజలంతా భక్తిశ్రద్ధలతో, సాంప్రదాయబద్ధంగా ఘనంగా నిర్వహించాలని వారు కోరారు. అలాగే ఉత్సవాలకు ప్రజలు, భక్తులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళా సోదరిమణులు, పెద్ద ఎత్తున హాజరై అమ్మవారి ఆశీస్సులు పొందాలని టీం రావణ్ సభ్యులు విజ్ఞప్తి చేశారు.

## విజన్ ఆంధ్రా విలేకరి మంద సత్యనందం మృతి పట్ల "షైన్ హై స్కూల్" దిగ్భ్రాంతి కుటుంబానికి 5,000 సాయం....

**బోనకల్ ఖమ్మం జిల్లా ఆగస్టు 07 తెలుగు జ్యోతి ప్రతినిధి:**

ఇటీవల రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందిన "విజన్ ఆంధ్రా" దినపత్రిక విలేకరి మందా సత్యనందం కుటుంబాన్ని "షైన్ హైస్కూల్" యాజమాన్యం పరామర్శించి, ఆర్థిక సాయం అందించింది.?శుక్రవారం స్థానిక షైన్ హైస్కూల్ కరస్పాండెంట్ షేక్ అన్సర్ పాషా, డైరెక్టర్లు లాల్ మహమ్మద్, సిరి ఫర్హాద్‌లతో కూడిన బృందం మృతుని నివాసానికి చేరుకుని, ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చారు. సత్యనందం అకాల మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

**ఆర్థిక చేయూత:**

సత్యనందం మృతితో దిక్కుతోచని స్థితిలో ఉన్న ఆయన సతీమణికి షైన్ హైస్కూల్ యాజమాన్యం తక్షణ సాయంగా ?5,000 (ఐదు వేల రూపాయల) నగదును అందజేసింది.

**ప్రజల పక్షాన నిలిచిన విలేకరి...**

ఈ సందర్భంగా కరస్పాండెంట్ షేక్ అన్సర్ పాషా మాట్లాడుతూ... "సత్యనందం విలేకరిగా మండలంలో నిష్పాక్షిక వార్తలతో ప్రజల సమస్యలను వెలికితీస్తూ, ఎల్లప్పుడూ సమాజ శ్రేయస్సు కోసం పరితపించేవారు. ఆయన అకాల మరణం మండల విలేకరుల రంగానికి, ప్రజలకు తీరని లోటు" అని విచారం వ్యక్తం చేశారు. ఆపద సమయంలో సత్యనందం కుటుంబానికి తమవంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని యాజమాన్యం ఈ సందర్భంగా భరోసానిచ్చింది. ఈ పరామర్శ కార్యక్రమంలో షైన్ హైస్కూల్ ప్రిన్సిపల్ అయిటి పాముల శ్వేత, అడ్మినిస్ట్రేటర్ దేగల వేలాద్రి, షేక్ ఖాజా పాషా తదితరులు పాల్గొన్నారు.

Printer, publisher and Owned by DUVVALA SHEKAR YADAV, Published from PLOT NO, 427, H NO 6-1-4, PRASHANTH NAGAR, MIYAPUR, HYDERABAD, TELANGANA - 500049.
Printed from NALIVELI EXPRESS, MAIN ROAD, PATTIKONDA, KURNOOL, ANDHRA PRADESH - 518380. Editor: DUVVALA SHEKAR YADAV, PRGI NO TGTEL/25/A2223

# మా భూమిని కబ్జా చేస్తున్నారు.. రైతుల ఆందోళన





22 ఏళ్లుగా సాగు చేస్తున్న భూమిని పరిరక్షించాలని డిమాండ్
నవాబుపేట తహసీల్దార్ కార్యాలయం ఎదుట రైతుల నిరసన
అధికారులు వెంటనే జోక్యం చేసుకుని న్యాయం చేయాలని వినతి

పఠాన్ చెరువు , ఆగస్టు 7 (తెలుగుజ్యోతి):

సంగారెడ్డి జిల్లా నవాబుపేట మండలంలో సాగు భూములను కబ్జా చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ పలువురు రైతులు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగారు. చేతుల్లో ప్లకార్డులు పట్టుకుని నినాదాలు చేస్తూ తమ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.రైతులు తెలిపిన వివరాల ప్రకారం, తాము దాదాపు 22 సంవత్సరాలుగా సంబంధిత భూమిలో వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నామని, అయితే ఇటీవల కొందరు వ్యక్తులు తప్పుడు హక్కులు చూపిస్తూ భూమిని ఆక్రమించుకునేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఈ చర్యల వల్ల తమ జీవనాధారం ప్రమాదంలో పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.భూమికి సంబంధించిన అన్ని రికార్డులు, ఆధారాలను ఇప్పటికే రెవెన్యూ అధికారులకు సమర్పించినప్పటికీ సమస్యకు ఇప్పటివరకు పరిష్కారం లభించలేదని రైతులు పేర్కొన్నారు. భూ వివాదాన్ని నిష్పక్షపాతంగా విచారించి, అక్రమ కబ్జాలను అడ్డుకుని తమకు న్యాయం చేయాలని కోరారు.అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించిన రైతులు, తమ భూములను పరిరక్షించేలా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో పలువురు రైతులు, గ్రామస్తులు పాల్గొని సంఘీభావం తెలిపారు.

# సదాశివపేట పట్టణంలో ఘనంగా దుర్గాభవాని మాత జాతర.







దుర్గాభవాని మాత జాతర లో పాల్గొన్న సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ తనయుడు చింతా సాయినాథ్.

తెలుగు జ్యోతి న్యూస్ 7 అక్టోబర్
సంగారెడ్డి ప్రతినిధి. డీ ప్రేమ్.

సంగారెడ్డి జిల్లా, సదాశివపేట పట్టణంలో ఘనంగా దుర్గాభవాని మాత జాతర నిర్వహించారు. ఆషాడ మాసం సందర్భంగా సదాశివపేట పట్టణంలో ఆనవాయితీగా దుర్గాభవాని మాత జాతరను సదాశివపేట పట్టణ ప్రజలందరూ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, ఉత్సాహంగా పాల్గొన్నారు. యువకులు నృత్యాలు నిర్వహించారు. సదాశివపేట పెద్దలు, ప్రముఖులు, పాల్గొని భవాని మాతకు మొక్కులు చెల్లించుకున్నారు. బి ఆర్ ఎస్ రాష్ట్ర యువ నాయకులు చింతా సాయినాథ్ మాట్లాడుతూ భవాని మాత ఆశీస్సులు సదాశివపేట పట్టణ ప్రజల కు, మరియు సంగారెడ్డి నియోజకవర్గ ప్రజలకు భవాని మాత ఆశీస్సులు ఉండాలని అందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ,సిరిసంపదలతో సుభిక్షంగా ఉండాలని, భవాని మాత కు మొక్కులు చెల్లించుకొని ప్రార్థించి వేడుకున్నారు. భవాని మాత జాతరలో పార్టీలకు అతీతంగా అందరు పాల్గొన్నారు.

## రోడ్డు ఆక్రమణలు, పబ్లిక్ టాయిలెట్ల సమస్యపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన పెనుగంచిప్రోలు విలేకరులు....



పెనుగంచిప్రోలు ఎన్టీఆర్ జిల్లా ఆగస్టు 07 తెలుగు జ్యోతి ప్రతినిధి:

పెనుగంచిప్రోలు గ్రామంలోని పోలీస్ స్టేషన్ దగ్గర నుండి తిరుపతమ్మ అమ్మవారి ఆలయం వద్దకు ఉన్న ప్రధాన రహదారిపై ఆక్రమణలు తొలగించాలని కోరుతూ మండల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో పిజిఆర్ ఎస్ లో కలెక్టర్ డాక్టర్ లక్ష్మీ షా కు ఫిర్యాదు చేశారు.గ్రామంలోని ఆర్కే ఫంక్షన్ హాల్ లో శుక్రవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీష ఆధ్వర్యంలో పి జి ఆర్ ఎస్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మండల ప్రెస్ క్లబ్ సభ్యులు మాదల శ్రీనివాసరావు, బత్తుల వెంకటరామయ్య, పులికొండ సాంబశివరావు,యానమండల నాగేశ్వరరావు, కాకాని రవి, బూర యశ్వంత్, దండా రామకృష్ణ, మద్దాల రామకృష్ణ తదితరుల ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ సెంటర్ వద్ద నుండి తిరుపతమ్మ అమ్మవారి ఆలయం వద్దకు వెళ్లేందుకు ప్రధాన రహదారి మొత్తం ఆక్రమణలకు గురి కావడంతో పలు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, అలాగే పోలీస్ స్టేషన్ సెంటర్ వద్ద ఆర్టీసీ బస్సుల కోసం ఎదురుచూసే ప్రయాణికులకు పబ్లిక్ టాయిలెట్స్ లేక మహిళలు వృద్ధులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై ఆయన సానుకూలంగా స్పందించి అధికారులకు తగు సూచనలు చేస్తానని తెలిపారు.

## మల్లెపల్లి చర్ల గోపులారం రోడ్డు మధ్యలో వర్షానికి నీళ్లు నిండి ప్రయాణికులకు తీవ్ర ఇబ్బంది.

తెలుగు జ్యోతి దినపత్రిక 7 ఆగస్టు సంగారెడ్డి ప్రతినిధి, డీ ప్రేమ్..





సంగారెడ్డి జిల్లా ,కొండాపూర్ మండలం మల్లేపల్లి బి చర్ల గోపులారం మధ్యలో గల చెరువు కట్ట అలుగు దగ్గర వర్షానికి రోడ్డుపై నిలిచి రహదారిపై వెళ్తున్న ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులకు గురైన రూ, ఆర్ అండ్ బి అధికారులు, జిల్లా కలెక్టర్ స్పందించి రోడ్డుపై మొరం వేయించి ప్రయాణికుల ఇబ్బందులు తొలగించాలని కొండాపూర్ మండలానికి చెందిన ఆయా గ్రామాల ప్రజలు కోరుచున్నారు.

## అంజయ్య నగర్ వార్డు ఆఫీస్ ను అన్యాక్రాంతం కాకుండా కాపాడిన.....డిప్యూటీ కమిషనర్ బాలకృష్ణ






తెలుగుజ్యోతి గచ్చిబౌలి:ఆగస్టు 07:

గత 30 సంవత్సరాలుగా కబ్జా కోరల్లో చిక్కుకున్న అంజయ్య నగర్ వార్డ్ ఆఫీసును సిఎంసి కమిషనర్ ఆదేశాల మేరకు డిప్యూటీ కమిషనర్ బాలకృష్ణ కబ్జా నుండి విముక్తి కల్పించడం జరిగింది.డిప్యూటీ కమిషనర్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం కూల్చివేతలు నిర్వహించడం జరిగినది. అంజయ్య నగర్ వార్డ్ ఆఫీసులోని పరిసరాలను గత కొన్ని సంవత్సరాలుగా కొంతమంది కబ్జా చేసి నివాసం ఉంటున్న వారిని డిప్యూటీ కమిషనర్ గుర్తించి వాటిని కూల్చివేసి అంజయ్య నగర్ వార్డ్ ఆఫీసు ని అందరికీ అందుబాటులోకి తీసుకురావడం జరిగింది.ఈ కూల్చివేతల వలన జరిగిన ప్రయోజనాలకు కాలనీవాసులు హర్షం వ్యక్తం చేయడం జరిగినది. వార్డు ఆఫీస్ విశాలంగా అందరికీ ఉపయోగకరంగా వినియోగించుకునే విధంగా కృషిచేసిన మున్సిపల్ అధికారులకు ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. కూల్చివేతల వలన నిరాశ్రయులైన ప్రజలకు ప్రభుత్వం నుండి ప్రత్యామ్నాయా ఏర్పాటు అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.ఈ కూల్చివేతల్లో టౌన్ ప్లానింగ్ అధికారులు,మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులపై మెడికల్ షాపు యజమాని దుర్భాషలు..జగ్గయ్యపేటలో తీవ్ర కలకలం!



మీడియా గొంతును అణచివేయాలని ప్రయత్నిస్తే సహించేది లేదు.. జర్నలిస్ట్ వర్గాలు...

జగ్గయ్యపేట ఎన్టీఆర్ జిల్లా ఆగస్టు 07 తెలుగు జ్యోతి ప్రతినిధి:

జగ్గయ్యపేట ముత్యాల రోడ్ లోని దుర్గా మెడికల్ షాపు యాజమాని డోగుపర్తి రమేష్ మీడియా ప్రతినిధులను ఉద్దేశించి అసభ్యకరమైన పదజాలంతో దుర్భాషలాడిన ఘటనపై జర్నలిస్టు వర్గాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. జగ్గయ్యపేటకు చెందిన దుర్గా మెడికల్ షాపు నిర్వాహకుడు డోగుపర్తి రమేష్ మీడియా ప్రతినిధుల పట్ల అనుచితంగా, అవమానకరంగా మాట్లాడినట్లు మీడియా వర్గాలు ఆరోపిస్తున్నాయి.ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడం, అధికారుల దృష్టికి సమస్యలను తీసుకెళ్లడం మీడియా బాధ్యత అని జర్నలిస్టులు పేర్కొంటున్నారు. అయితే మీడియా ప్రతినిధుల విధులను అడ్డుకునేలా లేదా వారిని కించపరిచేలా అసభ్యకర పదజాలాన్ని ఉపయోగించడం ఆందోళన కలిగించే విషయమని వారు అంటున్నారు.ఈ ఘటనపై సంబంధిత అధికారులు స్పందించి, జరిగిన విషయంపై పూర్తిస్థాయిలో విచారణ జరిపించాలని మీడియా ప్రతినిధులు కోరుతున్నారు. మీడియా సిబ్బందితో అనుచితంగా ప్రవర్తించినట్లు నిర్ధారణ అయితే, నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు."మీడియా గొంతును అణచివేయాలని ప్రయత్నిస్తే సహించేది లేదు.. జర్నలిస్టుల గౌరవానికి భంగం కలిగించే చర్యలపై అధికారులు స్పందించాలి" అని మీడియా వర్గాలు పేర్కొంటున్నాయి.అయితే ఈ ఘటనకు సంబంధించి డోగుపర్తి రమేష్ వివరణ, సంబంధిత అధికారుల స్పందన అందాల్సి ఉంది. వారి వివరణ లభించిన అనంతరం పూర్తి వివరాలతో తదుపరి కథనం అందించనున్నట్లు మీడియా వర్గాలు తెలిపాయి.

## మహిళ ఫిర్యాదుతో పోలీసు ఇన్‌స్పెక్టర్‌పై అత్యాచార కేసు నమోదు

అమీన్‌పూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు... భారతీయ న్యాయ సంహిత, సమాచార సాంకేతిక చట్టం కింద పలు సెక్షన్లు నమోదు
న్యాయం చేస్తానని నమ్మబలికి లైంగికంగా వేధించాడని మహిళ ఆరోపణ... గర్భం దాల్చిన తర్వాత బలవంతంగా గర్భస్రావం చేయించాడని ఫిర్యాదు

పటాన్‌చెరు, ఆగస్టు 7: తెలుగు జ్యోతి రిపోర్టర్ మన్నే ప్రసాద్

సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ పోలీస్ స్టేషన్‌లో జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌కు చెందిన ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు రెడ్డిపై నమోదైన కేసు రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారింది. బీరంగూడ జయలక్ష్మి నగర్‌కు చెందిన ఓ మహిళ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా పోలీసులు భారతీయ న్యాయ సంహితలోని పలు సెక్షన్లతో పాటు సమాచార సాంకేతిక చట్టంలోని నిబంధనల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం, 2026 ఆగస్టు 6వ తేదీ రాత్రి సుమారు 8 గంటల సమయంలో బాధితురాలు అమీన్‌పూర్ పోలీస్ స్టేషన్‌కు చేరుకుని తనకు జరిగిన అన్యాయంపై లిఖితపూర్వక ఫిర్యాదు చేసింది. అనంతరం పోలీసులు ఆమె వాంగ్మూలాన్ని నమోదు చేశారు.బాధితురాలు తన ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం, గతంలో కుటుంబ వివాదానికి సంబంధించి పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన సమయంలో అప్పట్లో విధులు నిర్వహిస్తున్న ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు రెడ్డి తనకు న్యాయం చేస్తానని నమ్మబలికాడని తెలిపింది. అనంతరం ఆ విశ్వాసాన్ని ఆసరాగా చేసుకుని తన సమ్మతి లేకుండా లైంగికంగా వేధించాడని ఆరోపించింది.ఆ ఘటనల ఫలితంగా తాను గర్భం దాల్చగా, అనంతరం బలవంతంగా గర్భస్రావం చేయించాడని, విషయం బయటకు చెబితే తీవ్ర పరిణామాలు ఉంటాయని బెదిరించాడని ఫిర్యాదులో పేర్కొంది. తాను పిలిచినప్పుడల్లా రావాలని ఒత్తిడి తెచ్చాడని, నిరాకరిస్తే దాడి చేసి గాయపరిచాడని, తన వద్ద నుంచి డబ్బులు కూడా తీసుకున్నాడని ఆరోపించింది.మహిళ ఇచ్చిన ఫిర్యాదును ప్రాథమికంగా పరిశీలించిన పోలీసులు ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు రెడ్డిపై..భారతీయ న్యాయ సంహిత సెక్షన్లు 64(2)(ఎ), 64(2)(ఎం), 68, 74, 75, 77, 78, 89, 115(2), 308, 351(3).తో పాటు సమాచార సాంకేతిక చట్టంలోని 66(ఈ), 67, 67(ఏ) సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.ఈ కేసు దర్యాప్తును అన్ని కోణాల్లో చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. బాధితురాలి వాంగ్మూలం, వైద్య పరీక్షలు, సాంకేతిక ఆధారాలు, ఇతర సాక్ష్యాలను సేకరించి చట్టప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటామని అధికారులు వెల్లడించారు.ఇదిలా ఉండగా, ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు రెడ్డిపై గతంలో కూడా లైంగిక వేధింపుల ఆరోపణలు రావడంతో అప్పటి సైబరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ ఆయనను సస్పెండ్ చేసిన విషయం మరోసారి చర్చనీయాంశంగా మారింది.ఈ తాజా కేసు నమోదుతో పోలీసు వర్గాల్లోనూ చర్చ జరుగుతోంది. చట్టాన్ని అమలు చేయాల్సిన బాధ్యత కలిగిన అధికారిపైనే ఇలాంటి తీవ్రమైన ఆరోపణలు రావడం ఆందోళన కలిగించే విషయమని పలువురు అభిప్రాయపడుతున్నారు. అయితే ప్రస్తుతం ఈ వ్యవహారం దర్యాప్తు దశలో ఉన్నందున, కేసులో లభించే సాక్ష్యాధారాలు, సంబంధిత వ్యక్తుల వాంగ్మూలాలు మరియు దర్యాప్తు ఫలితాల ఆధారంగానే వాస్తవాలు నిర్ధారణ కానున్నాయి.ఈ ఘటనపై పోలీసులు సమగ్ర దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. దర్యాప్తులో వెలుగులోకి వచ్చే ఆధారాల మేరకు చట్టపరమైన తదుపరి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.




# సంజీవయ్యనగర్ నల్లపోచమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

తెలుగు జ్యోతి న్యూస్ కుత్బుల్లాపూర్: ఆగస్టు 7

బోనాల పండుగ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 131వ డివిజన్ సంజీవయ్యనగర్‌లో ఉన్న శ్రీశ్రీశ్రీ నల్లపోచమ్మ దేవాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో బీఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, రాష్ట్ర ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికి, అమ్మవారి ప్రసాదం అందజేసి ఆశీర్వచనాలు అందించారు.

ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు యాదగిరి, జె. విజయ్ గుప్త, పెంటని ఉమామహేశ్వర్, జూలూరి వీరేందర్ గుప్త, దాస్, కనకయ్య, కృష్ణచారి, గంగాధర్, విజయ్, శ్రీధర్, దుర్గాపతి, రాజుతో పాటు నియోజకవర్గ యువజన అధ్యక్షుడు దూదిమెట్ల సోమేష్ యాదవ్,



డివిజన్ అధ్యక్షుడు దేవరకొండ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సత్తిరెడ్డి, సీనియర్ నాయకులు కిషోర్ చారి, రాకేష్ జాలిగం, అజయ్, సిద్దులు, నసీరుద్దీన్, నగేష్, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి నూతన జిల్లా అధ్యక్షుడు డి గిరి వర్ధన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేసిన డాక్టర్ దాసి నాగరాజు

నిజాంపేట్ తెలుగు జ్యోతి ప్రతినిధి ఆగస్టు 7

బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా నూతన అధ్యక్షులుగా నియమితులైన డి.గిరి వర్ధన్ రెడ్డి ని బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కారుణ్య వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ దాసి నాగరాజు జిల్లా ఎస్సీ మోర్చా బృందంతో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నూతన అధ్యక్షుడిని శాలువతో ఘనంగా సత్కరించి అమ్మవారి ప్రతిమను బహుకరించారు. ఈ సందర్భంగా డాక్టర్ దాసి నాగరాజు మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి పట్ల నిబద్ధత గల నిస్వార్థ నాయకుడు గిరి వర్ధన్ రెడ్డి అని వారి నాయకత్వంలో జిల్లాలో బిజెపి పరిపూర్ణ అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ .. జిల్లా కమిటీలో ఎస్సీలకు ప్రాతినిధ్యం ఉండే విధంగా జిల్లా ఎస్సీ సీనియర్ నాయకులకు అవకాశం కల్పించాలని, జిల్లాలో అ పరిష్కృతంగా ఉన్న ఎస్సీ సమస్యలను పరిష్కరించడంలో జిల్లా అధ్యక్షుడిగాచొరవ తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఎస్సీ డిక్లరేషన్ హామీలను నెరవేర్చుట కొరకు భవిష్యత్తులోభారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా చేసే పోరాటాలకు పూర్తి సహకారం అందించాలని గిరి వర్ధన్ రెడ్డిని కోరారు.

ఈ సందర్భంగా నూతన జిల్లా అధ్యక్షులు గిరివర్ధన్ రెడ్డి



మాట్లాడుతూ జిల్లా కమిటీలో ఎస్సీలకు కూడా ప్రాతినిధ్యం ఉండే విధంగా చూస్తానని జిల్లాలో ఉన్న ఎస్సీ సమస్యలను తన వద్దకు తీసుకొస్తే ఖచ్చితంగా వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు



కె.సుధాకర్, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ పద్మిని, మోర్చా రాష్ట్ర నాయకులు నిత్యానంద్, అజిత్, బద్రి, ప్రశాంత్, బలరాం,రవి శేఖర్, సుజాత,రాములు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి పాలన: కమిషనర్ సృజన




ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు
ట్రాఫిక్, మౌలిక వసతులు, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి
అధికారుల సమన్వయంతో అభివృద్ధి పనులు వేగవంతం

శేరిలింగంపల్లి , ఆగస్టు 7 (తెలుగుజ్యోతి):

ప్రజా సమస్యల పరిష్కారమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని జీహెచ్ఎంసీ కమిషనర్ సృజన తెలిపారు. శుక్రవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడుతూ నగరంలో ట్రాఫిక్ సమస్యల నివారణ, పారిశుద్ధ్య నిర్వహణ, మౌలిక వసతుల కల్పన, ప్రజలకు అవసరమైన సౌకర్యాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు చెప్పారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే సమస్యలను గుర్తించి వాటిని వేగంగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు పేర్కొన్నారు. రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి సరఫరా, మురుగునీటి సమస్యలు, పార్కుల అభివృద్ధి వంటి అంశాల్లో అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రతి శాఖ బాధ్యతాయుతంగా వ్యవహరించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, అభివృద్ధి పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని స్పష్టం చేశారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిశీలించి వెంటనే స్పందించాలని, పెండింగ్‌లో ఉన్న పనులను వేగంగా పూర్తి చేసి నగర అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని కమిషనర్ సృజన అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో పారదర్శకత, జవాబుదారీతనంతో పనిచేస్తే ప్రభుత్వంపై ప్రజల విశ్వాసం మరింత పెరుగుతుందని ఆమె అన్నారు.

## ప్రశాంత్ కిశోర్‌తో డిప్యూటీ సీఎం సునేత్ర పవార్ భేటీ

మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఎన్సీపీ అధినేత్రి సునేత్ర పవార్ రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్‌తో సమావేశం కావడం రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీసింది. ఈ పరిణామంపై అధికార మహాయుతి కూటమిలోని బీజేపీ స్పందించింది. కూటమిలో అనుమానాలకు, విభేదాలకు తావిచ్చే చర్యలకు పాల్పడవద్దని మిత్రపక్షమైన ఎన్సీపీకి పరోక్షంగా హెచ్చరికలు జారీ చేసింది.

## చర్ల గోపులారం మాజీ ఉప సర్పంచ్ సీనియర్, నాయకులు రుక్మయ్య జన్మదిన వేడుకలు.



తెలుగు జ్యోతి దినపత్రిక ఆగస్టు 7 జిల్లా ప్రతినిధి, డీ ప్రేమ్.

సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం చర్ల గోపులారం గ్రామానికి చెందిన అమరావతి రుక్మయ్య ముదిరాజ్ మాజీ ఉపసర్పంచ్ సీనియర్ నాయకులు వారి జన్మదిన సందర్భంగా ఈరోజు వారి నివాసంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ఈ జన్మదిన వేడుకలకు డాక్టర్ డీ ప్రేమానందం రాష్ట్ర నాయకులు ఉమ్మడి మెదక్ జిల్లా అట్రాసిటీ విజిల్స్ కమిషన్ మాజీ డైరెక్టర్ హాజరై పాల్గొన్నారు. చర్ల గోపులారం సర్పంచ్ జీ మహేశ్వరి సతీష్, ఉపసర్పంచ్ జి పున్నెమ్మ రాములు యాదవ్, పంచాయతీ సభ్యులు, జి నవీన్, ఏ రవి, ఎం వీరమణి కిష్టయ్య, జి లక్ష్మయ్య మాజీ పంచాయతీ సభ్యులు, జి వంశీ శ్రీధర్ ముదిరాజ్ బీసీ సంక్షేమ సంఘం యువ నాయకులు, ఏ శ్రీకాంత్ ముదిరాజ్, పి బాల్ రాజ్ గౌడ్ నాయకులు, తదితరులు పాల్గొని ఏ రుక్మయ్య ముదిరాజ్ మాజీ ఉపసర్పంచ్ కి శాలువాలతో సత్కరించి , కేక్ కట్ చేయించి స్వీట్లు తినిపించిన తరువాత శుభాకాంక్షలు తెలియజేసినారు. వారు మాట్లాడుతూ ఏ రుక్మయ్యకు భగవంతుడు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు కలగజేయాలని, ఇలాంటి జన్మదిన వేడుకలు సంతోషంగా ఎన్నెన్నో జరుపుకునే విధంగా భగవంతుడు ఆశీర్వదించి దీవించాలని కోరినారు. ఏ రుక్మయ్య సీనియర్ నాయకులు వారు మాట్లాడుతూ చర్ల గోపులారం నాయకులు, మా నివాసానికి వచ్చి మాకు శాలువాలతో సత్కరించి కేక్ కట్ చేసి స్వీట్లు తినిపించినందుకు వారికి నేను కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అన్నారు.

## భయపడొద్దు, నేనున్నాను:

ప్రధాని నరేంద్ర మోదీ ఎన్డీయేలోని నూతన మిత్రపక్షాలకు, ముఖ్యంగా తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ), శివసేన (ఉద్ధవ్ వర్గం) నుంచి వచ్చిన రెబల్ ఎంపీలకు కీలక భరోసా ఇచ్చారు. “ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు, నేను మీకు అండగా ఉంటాను” అని ఆయన అభయమిచ్చారు. శుక్రవారం ఉదయం తన నివాసంలో సుమారు 45 మంది ఎన్డీయే ఎంపీలతో ఏర్పాటు చేసిన అల్పాహార సమావేశంలో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. పార్లమెంటు వర్షాకాల సమావేశాలకు పదేపదే అంతరాయం కలుగుతున్న నేపథ్యంలో ఈ భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది.

## అక్రమ నిర్మాణాలు కూల్చడమే కాదు.. ఆక్రమణదారులను అరెస్ట్ చేయాలి: ఉమా మహేష్



తెలుగు జ్యోతి న్యూస్ జగద్గిరిగుట్ట:ఆగస్టు 7

జగద్గిరిగుట్ట సర్వే నంబర్ 348/1లో ప్రభుత్వ భూములు వరుసగా ఆక్రమణలకు గురవుతున్నాయని, వెంటనే వాటిని పరిరక్షిస్తూ అక్రమ నిర్మాణాలను కూల్చివేయడమే కాకుండా ఆక్రమణదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్టులు చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సీపీఐ మండల సమితి ఆధ్వర్యంలో శుక్రవారం ఎమ్మార్వో రాజేష్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉమా మహేష్ మాట్లాడుతూ, జగద్గిరిగుట్టలోని జాంబవంతుని గుడి స్థలంలో గతంలో అధికారులు అక్రమ నిర్మాణాలను తొలగించినప్పటికీ, మళ్లీ అదే ప్రాంతంలో నిర్మాణాలు కొనసాగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి ఆక్రమణలు పలు ప్రాంతాల్లో కొనసాగుతున్నాయని, సంబంధిత అధికార యంత్రాంగం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే, జగద్గిరిగుట్టలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి ఆలయానికి చెందిన భూములను హైకోర్టు ఉత్తర్వుల మేరకు వెంటనే సర్వే చేసి ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. లేకపోతే ప్రభుత్వ భూములు ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్లిపోయే ప్రమాదం ఉందని, భవిష్యత్ తరాలకు ప్రభుత్వ భూములు లేకుండా పోయే పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు. రాజీవ్ గృహకల్పలో షాపింగ్ కాంప్లెక్స్ కోసం కేటాయించిన భూమిని కూడా కొందరు పట్టాల పేరుతో ఆక్రమించుకుంటున్నారని, ఆ పట్టాల ప్రామాణికతను పరిశీలించి నకిలీ పట్టాలు ఉన్నట్లు తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే సోమయ్యనగర్‌లో సలాసర్ స్థలమంటూ చిన్న చిన్న ప్లాట్లుగా విభజించి విక్రయిస్తున్నారనే ప్రచారం జరుగుతోందని, వేద పాఠశాల నుంచి వెళ్లే దారి పక్కన కూడా అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయని తెలిపారు. వెంటనే వాటిని తొలగించి ప్రభుత్వ భూములను పరిరక్షించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి స్వామి, సహాయ కార్యదర్శి రాములు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, మండల కోశాధికారి సదానంద్ తదితరులు పాల్గొన్నారు.

## బాచుపల్లిలో ఘనంగా “మదర్ సాల్” కార్యక్రమం.. ముఖ్య అతిథిగా కాంగ్రెస్ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి



తెలుగు జ్యోతి న్యూస్ బాచుపల్లి:ఆగస్టు 7

బాచుపల్లి గ్రామంలో ముస్లిం సోదరుల ఆధ్వర్యంలో నిర్వహించిన “మదర్ సాల్” (మదర్సా) కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొలన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ, మత సామరస్యం, సోదరభావం, పరస్పర గౌరవాన్ని పెంపొందించే ఇటువంటి కార్యక్రమాలు సమాజానికి ఎంతో అవసరమని అన్నారు. గ్రామంలో అన్ని వర్గాల ప్రజలు ఐకమత్యంతో, శాంతియుత వాతావరణంలో కలిసి మెలిసి జీవించాలని ఆకాంక్షించారు. సమాజంలో సామాజిక ఐక్యతను బలోపేతం చేసే ప్రతి కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని పేర్కొన్నారు. అనంతరం నిర్వాహకులు కొలన్ హన్మంత్ రెడ్డికి ఘన స్వాగతం పలికి, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కొలన్ కృష్ణారెడ్డి, మాజీ సర్పంచులు సుధాకర్, సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షుడు కొలన్ జీవన్ రెడ్డి, నిజాంపేట్ సర్కిల్ అధ్యక్షుడు కొలన్ రాజశేఖర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సీతారామ్ రెడ్డి, కొలన్ బాల్ రెడ్డి, ఆలేటి శ్రీనివాస్, బిక్కన్ షా, కొలన్ యుద్ధం రెడ్డి, గోపాల్ రెడ్డి, జనార్దన్, ఎస్.డి. సాలీమ్, ఎస్.డి. సాలీమ్ అక్బర్, ఫారూఖ్, చాంద్, అక్బర్, ఖాజా, శంకర్ రెడ్డి, జీతూ మాధవ్ రెడ్డి, సి.హెచ్. జీతయ్య, కె. జీతయ్య, ఆగం శంకర్, వెంకటేష్, ఉదం రెడ్డి, జి. శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ, ఆరెస్సెస్ మధ్య సమన్వయం కొరవడింది

బీజేపీ, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆరెస్సెస్) మధ్య సమన్వయం లోపించిందని కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే విమర్శించారు. జెన్-జీ యువతపై ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భగవత్ చేసిన వ్యాఖ్యలను బీజేపీ నేతలు పరిగణనలోకి తీసుకోవాలని ఆయన సూచించారు. శుక్రవారం మహారాష్ట్రలోని ఛత్రపతి శంభాజీనగర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ముంబైలో జెన్-జీ, జెన్-ఆల్ఫా విద్యార్థులతో జరిగిన కార్యక్రమంలో మోహన్ భగవత్ చేసిన ప్రసంగాన్ని ఈ సందర్భంగా దీప్కే ప్రస్తావించారు. “నిరసనలు తెలుపుతున్న జెన్-జీ యువత దేశ వ్యతిరేకులు కాదు, వారి ఆందోళనల్లో నిజాయతీ ఉంది,

# ఈదురుగాలులతో భారీ వర్షాలు

-మొదటిపేజీ తరువాయి
వాతావరణ కేంద్రం అధికారి రాఘవేంద్రరాజు తెలిపారు. దీని కారణంగా నిజామాబాద్‌లో గురువారం భారీ వర్షాలు పడ్డాయని, మిగిలిన జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురిసినట్లుగా వివరించారు. ఇవాళ కూడా కన్వర్జన్స్? జోన్? కొనసాగుతుందన్నారు. ఇందువల్ల ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో ఒకటి, రెండు చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఆయన తెలిపారు. హైదరాబాద్?లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. రాష్ట్రంలో వర్షపాతలోటు -8గా ఉందని రాఘవేంద్రరాజు తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో అత్యధికంగా -47శాతం లోటు వర్షపాతం ఉందన్నారు.



### ఈనెల 13 తర్వాత అల్పపీడనం ఏర్పడే అవకాశం

ఉత్తర భారతదేశంలో ఇప్పటికే ఒక అల్పపీడనం ఏర్పడిందని వాతావరణశాఖ తెలిపింది. దాని ప్రభావం తెలంగాణ రాష్ట్రంపై అంతగా లేదని పేర్కొంది. రాబోవు 13వ తేదీ వరకు ఎలాంటి అల్పపీడనం ఏర్పడే అవకాశం కనిపించట్లేదని ఐఎండీ అధికారి రాఘవేంద్రరాజు వివరించారు. ఈనెల 13వ తేదీ తర్వాత ఒడిశా తీరంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని, అయితే వాటిపై కచ్చితమైన అంచనా లేదని ఆయన వివరించారు. నైరుతి రుతుపవనాలు ప్రస్తుతం బలహీనంగా ఉన్నాయన్నాయి. గాలివేగం ఆధారంగా వాటిస్థితిని తెలుసుకోవచ్చున్నారు. ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా వర్షం పడిందని, అయితే అవి తేలికపాటి జల్లులని ఆయన వివరించారు. దీనిని వీక్‌మాన్‌సూన్‌గా వ్యవహరిస్తారని తెలిపారు. "రాష్ట్రంలో తూర్పు జిల్లాలైన ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మంలలో ఇవాళ ఒకటి, రెండు చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. హైదరాబాద్?లో ఒకటి లేదా రెండు చోట్ల మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. తేలికపాటి వర్షాలు సిటీ అంతటా ఉంటాయి. రాష్ట్రంలో వర్షపాత లోటు -8 గా ఉంది. ప్రస్తుత పరిస్థితుల్లో నైరుతి రుతుపవనాలు బలహీనంగా ఉన్నాయి."

### పలుచోట్ల మోస్తరు వర్షం

హైదరాబాద్? నగరంలో గురువారం సాయంత్రం పలుచోట్ల మోస్తరు వర్షం కురిసింది. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఫిలింనగర్, బేగంపేట్, హైటెక్ సిటీ, రాయదుర్గం, మాదాపూర్, మెహిదీపట్నంలో కురిసిన వర్షానికి ప్రజలు తడిసిముద్దయ్యారు. గచ్చిబౌలి, మణికొండ, ప్యాట్నీ, పంజాగుట్టా, అమీర్‌పేట్, ఎస్?ఆర్నగర్ సహా పలు ప్రాంతాల్లో వర్షం పడింది. రహదారిపై వర్షపునీరు చేరడంతో వాహనాల రాకపోకలకు కొంతమేర అంతరాయం ఏర్పడింది. వాహనదారులు అర్ధరాత్రి వేళ ఇంటికి చేరుకునేందుకు ఇబ్బందిపడ్డారు. రహదారిపై నీరు చేరడంతో నెమ్మదిగా రాకపోకలు జరిగాయి.

### జూన్, జులై నెలల్లో -5 శాతం లోటు

నైరుతి రుతుపవనాల్లో జూన్, జులై నెలల్లో రాష్ట్రంలో -5 శాతం సగటు లోటు నమోదైంది. ఈ రెండు నెలల్లోనే 357.7 మి.మీ వర్షం కురవాల్సి ఉన్నప్పటికీ, 339.3 మిల్లీమీటర్ల వర్షపాతం మాత్రమే కురిసింది. ఎల్‌నినో ప్రభావం కారణంగా రాష్ట్రానికి ఈ ఏడాది నైరుతి రుతుపవనాల ఆగమనం ఆలస్యమైంది. వర్షానికి, వర్షానికి మధ్య తీవ్ర అంతరం ఏర్పడటంతో జూన్‌లో 12 శాతం లోటు నమోదవ్వగా, జులైలోనూ భారీగా వర్షపాత లోటు ఏర్పడుతుందని మొదట్లో అంచనా వేశారు. అనుకోకుండా ఒడిశా-బంగాల్ తీరంలో ఏర్పడిన వాయుగుండం ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంపై నుంచి ప్రయాణించడం, దానికి అనుబంధంగా ద్రోణి ఏర్పడటంతో ఆ ప్రభావం తెలంగాణ రాష్ట్రంపై పడింది.

# వరి వద్దు.. ప్రత్యామ్నాయ పంటలే మేలు

-మొదటిపేజీ తరువాయి
మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నీటిపారుదల, వ్యవసాయ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, ఇతర సంబంధిత వర్గాలతో కూడిన జిల్లా నీటిపారుదల సలహా మండళ్లు ప్రతి పంట కాలానికి ముందు, పంట సీజన్‌లో తప్పనిసరిగా సమావేశమై జలాశయాల నీటి నిల్వలు, ఆశించదగిన నీటి ప్రవాహాలు, స్థానిక వర్షపాతం, తాగునీటి అవసరాలు, కమాండ్ ఏరియాల్లోని సాగు పరిస్థితులను సమగ్రంగా సమీక్షించి రైతులకు శాస్త్రీయమైన, విశ్వసనీయమైన మార్గదర్శకాలు ఇవ్వాలని ఆదేశించారు. ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వీలైన జిల్లాల్లో రేపటి నుంచే నీటిపారుదల సలహా మండళ్ల సమావేశాలు నిర్వహించాలని కలెక్టర్లను ఆదేశించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈ మండళ్లు కేవలం నీటి విడుదలలపై నిర్ణయాలు తీసుకునే వేదికలు మాత్రమే కాకుండా రైతులు ఏ పంట వేస్తే భవిష్యత్తులో నష్టపోకుండా ఉంటారో ముందుగానే తెలియజేసే బాధ్యతాయుతమైన వ్యవస్థగా పనిచేయాలని స్పష్టం చేశారు. ప్రస్తుతం ఉన్న జలాశయాల నీటి నిల్వలు, రుతుపవనాల మిగిలిన కాలంలో వర్షపాతం అంచనాలను పరిశీలిస్తే అత్యంత జాగ్రత్తతో పంటల ప్రణాళిక రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు.

నీటి లభ్యత తక్కువగా ఉన్న ప్రాజెక్టుల కింద రైతులు వరి వంటి అధిక నీటి అవసరమున్న పంటలను సాగు చేయవద్దని ఆయన స్పష్టంగా హెచ్చరించారు. ఆగస్టు తొలి వారంలో కురిసిన వర్షాలతో కొంత ఉపశమనం లభించినప్పటికీ, ఆ వర్షాలను ఆధారంగా చేసుకుని రైతులు వరి సాగుకు వెళ్లడం సముచితం కాదన్నారు. ఒకసారి తడిపే అవకాశం లభించినా, రెండోసారి నీరు అందించే పరిస్థితి అనిశ్చితంగా మారే అవకాశం ఉందని, ప్రస్తుతం ప్రోత్సహించి రైతులను పంట వేయించి రెండు మూడు నెలల తర్వాత ఇబ్బందులకు గురిచేయడం ప్రభుత్వ ఉద్దేశం కాదని స్పష్టం చేశారు. ప్రతి కమాండ్ ఏరియాలో ఎంత మేరకు సాగునీరు అందించగలమో, ఎక్కడ పరిమితులు ఉన్నాయో కలెక్టర్లు, నీటిపారుదల ఇంజినీర్లు, వ్యవసాయ అధికారులు రైతులకు అధికారికంగా తెలియజేయాలని సూచించారు.



రాష్ట్రంలోని ప్రధాన జలాశయాల ప్రస్తుత పరిస్థితిపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని కలెక్టర్లకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచించారు. ముఖ్యంగా నాగార్జునసాగర్, శ్రీరాంసాగర్ ప్రాజెక్టుల్లో నీటి మట్టాలు ఇంకా ఆశించిన స్థాయికి చేరుకోలేదని పేర్కొంటూ, ఆయా కమాండ్ ఏరియాల్లో నేల స్వభావం, నీటి లభ్యత, వ్యవసాయ శాఖ సిఫార్సులను పరిగణనలోకి తీసుకుని తక్కువ నీటి అవసరమున్న ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించాలని ఆయన ఆదేశించారు.

వచ్చే వేసవిలో రాష్ట్రంలో ఎలాంటి తాగునీటి సంక్షోభం తలెత్తకుండా ఇప్పటి నుంచే అవసరమైన నీటి నిల్వలను పరిరక్షించాలని గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారులను మంత్రి ఆదేశించారు. స్థానిక లేదా రాజకీయ ఒత్తిళ్లకు లోనై విచక్షణారహితంగా నీటిని విడుదల చేయరాదని హెచ్చరిస్తూ, గ్రామీణ నీటి సరఫరా శాఖ ఇంజినీర్-ఇన్-చీఫ్, నీటిపారుదల శాఖ ఇంజినీర్-ఇన్-చీఫ్ (జనరల్) ఓ.వి. రమేష్ బాబుతో సమన్వయం చేసుకుని భవిష్యత్తు తాగునీటి అవసరాలకు తప్పనిసరిగా ఎంత నీటిని నిల్వ ఉంచాలనే అంశాన్ని నిర్ణయించాలని ఆదేశించారు.

అదే వీడియో కాన్ఫరెన్స్‌లో పౌర సరఫరాల శాఖ పనితీరును సమీక్షించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నో సంవత్సరాల అనంతరం అర్హులైన కొత్త లబ్ధిదారులను ప్రజాపంపిణీ వ్యవస్థలో చేర్చి రేషన్ కార్డుల జారీ ప్రక్రియను వేగవంతం చేసిందన్నారు. ఈ క్రమంలో సుమారు 61 లక్షల మంది కొత్త లబ్ధిదారులను చేర్చి దాదాపు 16 లక్షల కొత్త రేషన్ కార్డులు జారీ చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం తెలంగాణలో సుమారు 1.06 కోట్ల రేషన్ కార్డుల ద్వారా 3.42 కోట్ల మంది లబ్ధిదారులకు ప్రజాపంపిణీ వ్యవస్థ సేవలు అందుతున్నాయని, ప్రతి నెల సుమారు 2.16 లక్షల మెట్రిక్ టన్నుల సన్నబియ్యాన్ని ఉచితంగా పంపిణీ చేస్తున్నామని పేర్కొన్నారు. గతంలో పంపిణీ చేసిన దొడ్డు బియ్యం స్థానంలో ప్రతి అర్హుడికి నెలకు ఆరు కిలోల నాణ్యమైన సన్నబియ్యాన్ని ప్రభుత్వం ఉచితంగా అందిస్తోందన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా రేషన్ స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఆగస్టు 15న సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ముఖ్యమంత్రి శ్రీ ఏ. రేవంత్ రెడ్డి అధికారికంగా ప్రారంభిస్తారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. అదే రోజు రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన లబ్ధిదారులకు రేషన్ స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమం ప్రారంభమవుతుందని ఆయన తెలిపారు.

# బీఆర్ఎస్ ప్రజలను తప్పుదోవ పట్టిస్తోంది

**హైదరాబాద్:** ఉమ్మడి పాలమూరు జిల్లా సాగునీటి ప్రాజెక్టులపై బీఆర్ఎస్ నేతలు చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు మండిపడ్డారు. శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశవ్యాప్తంగా ఎల్‌నినో ప్రభావం వల్ల వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని, అయినప్పటికీ ఆల్మట్టి, జూరాల నుంచి నెట్టెంపాడు, భీమా, కోయిల్‌సాగర్ ప్రాజెక్టులకు ప్రణాళిక ప్రకారం నీటి పంపిణీ కొనసాగుతోందని మంత్రి తెలిపారు. సాగునీటి అధికారుల సూచనల మేరకు వచ్చిన ఇన్‌ఫ్లోకు అనుగుణంగా నీటి నిర్వహణ జరుగుతోందని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి సొంత జిల్లాకు నీళ్లు ఇవ్వడం లేదంటూ బీఆర్ఎస్ చేస్తున్న ప్రచారం పూర్తిగా అసత్యమని జూపల్లి స్పష్టం చేశారు. పాలమూరు బిడ్డ అయిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా అల్లుడు అయిన సాగునీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నీటిని నిలిపివేశారన్న వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు.

ప్రజలను తప్పుదోవ పట్టించి రాజకీయ పబ్బం గడుపుకోవడానికే బీఆర్ఎస్ హంగామా చేస్తోందని ఆరోపించారు. జూరాలకు నీళ్లు వదలాలంటూ ప్రాజెక్టుల వద్ద ముందుగానే డ్రామాలు చేస్తూ, అధికారులు నీటిని విడుదల చేసిన తర్వాత దానిని తమ క్రెడిట్‌గా ప్రచారం చేసుకోవడమే వారి లక్ష్యమని విమర్శించారు.



ఉమ్మడి పాలమూరు జిల్లాలోని కల్వకుర్తి, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్, భీమా ప్రాజెక్టులకు కాంగ్రెస్ హయాంలోనే దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి శ్రీకారం చుట్టారని గుర్తుచేశారు. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, కల్వకుర్తి ఎత్తిపోతల పనులు ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు.

చెడిపోయిన పంపులు, మోటార్లు, కాల్వలు, డిస్ట్రిబ్యూటరీలను కూడా మరమ్మతు చేయకుండా నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. భీమా ప్రాజెక్టు ద్వారా వేలాది ఎకరాలకు సాగునీరు అందించే అవకాశాన్ని బీఆర్ఎస్ కోల్పోయిందని, జూరాలకు 50 టీఎంసీల నీటి వినియోగానికి అవసరమైన రిజర్వాయర్లు కూడా నిర్మించలేదని అన్నారు. గట్టు, తుమ్మిళ్ల వంటి ప్రాజెక్టులను సైతం విస్మరించిందని ఆరోపించారు.

ఉమ్మడి పాలమూరు జిల్లాలో పెండింగ్‌లో ఉన్న అన్ని సాగునీటి ప్రాజెక్టులను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేస్తుందని, పాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని వంద శాతం పూర్తి చేసి రైతులకు సాగునీరు అందిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. రాష్ట్ర విభజన చట్టం ప్రకారం తెలంగాణకు కృష్ణా జలాల్లో ఉన్న హక్కులను సాధించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పోరాడుతుందని జూపల్లి పేర్కొన్నారు. రాష్ట్ర నీటి హక్కులను కాపాడుతూ తెలంగాణ ప్రయోజనాలను సాధిస్తామని స్పష్టం చేశారు.

ఎల్‌నినో ప్రభావం కొనసాగుతున్న నేపథ్యంలో రైతులు అధికారులు సూచించిన ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని సూచించారు. పంట కొనుగోలు, బోనస్ అంశాలపై బీఆర్ఎస్ చేస్తున్న ప్రచారం అసత్యమని, పాలమూరు జిల్లా రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. సాగు, తాగునీటి అవసరాల కోసం ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని, ఉమ్మడి పాలమూరు జిల్లాకు సంబంధించిన ప్రాజెక్టుల పనులను వేగవంతం చేస్తున్నామని మంత్రి జూపల్లి వెల్లడించారు.

## అన్ని ప్రైవేటు స్కూల్స్ ఫీజుల వివరాలను డిస్‌ప్లే చేయాల్సిందే

-మొదటిపేజీ తరువాయి
నిర్ణయించారు అనే అంశాలకు సంబంధించి పాఠశాల గవర్నింగ్ బాడీ సభ్యుల సంతకాలతో కూడిన డాక్యుమెంట్లను కూడా పోర్టల్‌లో పొందుపరచాలని స్పష్టం చేసింది. ఫీజు వివరాలను డిస్‌ప్లే చేయని పాఠశాలలకు షోకాజ్ నోటీసులు జారీ చేసి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారులకు సూచించింది. దీంతో ప్రైవేట్ పాఠశాలల ఫీజుల విషయంలో తల్లిదండ్రులకు స్పష్టత, పారదర్శకత పెరగుతుందని అభిప్రాయపడింది.

### ప్రైవేటు స్కూళ్ల ఫీజుల దందా

రాష్ట్రవ్యాప్తంగా సుమారు 12,000 ప్రైవేట్ పాఠశాలలు ఉన్నాయి. వీటిలో చాలా స్కూళు ఏటా ఇష్టారాజ్యంగా ఫీజులను పెంచుతున్నాయని, తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పెరిగిన ఫీజులను కట్టలేక సామాన్యులు, మధ్యతరగతి వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారమే ఫీజులు పెంచాల్సి ఉన్నప్పటికీ కొన్ని ప్రైవేటు స్కూల్స్? మాత్రం భారీగా ఫీజులు పెంచుతూ తల్లిదండ్రులను కలవరానికి గురిచేస్తున్నాయి.

ఈ ఫీజులను నియంత్రించేందుకు ఓ చట్టం తీసుకురావాల్సిన అవసరం ఉందని ప్రభుత్వం రెండేళ్ల క్రితమే నిర్ణయించింది. రెండేళ్లకు ఒకసారి 8 శాతం ఫీజు పెంపును ప్రతిపాదిస్తూ ఏడాదిన్నర క్రితమే డ్రాఫ్ట్? బిల్లును సిద్ధం చేశారు. ప్రజల నుంచి సూచనలు, అభిప్రాయాలను స్వీకరించేందుకు ఈ ముసాయిదాను ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచాలని సీఎం రేవంత్ రెడ్డి గత ఫిబ్రవరిలో ఆదేశించారు. కానీ అది ఇంకా కార్యరూపం దాల్చలేదు.

### నియంత్రణ కరవు

ప్రైవేట్ స్కూల్‌ల్లో ఫీజుల నియంత్రణ లేకపోవడంతో కొన్ని పాఠశాలల యాజమాన్యాలు అధికంగా నిర్ణయించారు. సాధారణంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన మేర ఫీజులు వసూలు చేయాలి. గతంలో ప్రాథమిక తరగతులకు రూ.9వేలు, ఉన్నత తరగతులకు రూ.13 వేలకు ప్రభుత్వం నిర్ణయించగా ఆయా యాజమాన్యాలు కోర్టులను ఆశ్రయించాయి. దీంతో సదరు ఉత్తర్వులను నిలిపివేశారు. అప్పటినుంచి పాఠశాల మేనేజ్?మెంట్లే ఫీజులు నిర్ణయించుకునే వెలుసుబాటు కల్పించింది. ఫీజుల క్రమబద్ధీకరణకు కమిటీ లేకపోవడంతోనే ఈ సమస్యకు కారణమైంది.

### 2027-28 నాటికి ఫీజు నియంత్రణ చట్టం

సీఎం ముఖ్య కార్యదర్శి ఎన్.శ్రీధర్ అధికారులతో ఇటీవల ఫీజు నియంత్రణపై చర్చించి ప్రస్తుత ఫీజు వివరాలతో పాటు ఇతర సంబంధిత సమాచారాన్ని సేకరించాలని ఆదేశించినట్లు సమాచారం. అదేవిధంగా తరగతుల వారీగా ఫీజు వివరాలను కూడా ప్రదర్శించాలని ఆడిట్ నివేదికలను సమర్పించాలని పాఠశాల విద్యాశాఖ కీలక ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. మరోవైపు ముసాయిదా బిల్లుపై ప్రజల అభిప్రాయాలను సేకరించి మంత్రివర్గంలో చర్చించిన తర్వాత శాసనసభలో ప్రవేశపెట్టాలని తెలంగాణ ప్రభుత్వం యోచిస్తోంది. మొత్తంమీద 2027-28 అకాడమిక్? ఇయర్? నాటికి ఫీజు నియంత్రణ చట్టం అమల్లోకి వచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

## కృత్రిమ మేధతో జీఎస్టీ లోపాలకు అడ్డుకట్ట

-మొదటిపేజీ తరువాయి
ఇరువురూ సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం జీఎస్టీ, ఎక్సైజ్ శాఖలకు సంబంధించి ఆదాయ పెంపునకు ఉన్న మార్గాలు, ఇరు శాఖల్లో చేపట్టాల్సిన సంస్కరణలు, ఏఐతో వ్యవస్థలను పటిష్టం చేసుకునే అంశాలపై అరవింద్ సుబ్రమణియన్ పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు.

### శాఖల మధ్య మరింత సమన్వయం అవసరం..

ఈ సందర్భంగా అరవింద్ సుబ్రమణియన్ మాట్లాడుతూ ఏఐ టెక్నాలజీతో జీఎస్టీ వ్యవస్థలో లోపాలకు అడ్డుకట్ట వేసేందుకు, పన్ను లీకేజీలను అరికట్టేందుకు ప్రభుత్వ శాఖల మధ్య మరింత సమన్వయం అవసరమని సూచించారు. రాష్ట్ర ఖజానాకు రాబడి పెంచుతూనే సులభతర వాణిజ్యం (ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్) మెరుగుపరిచేలా టెక్నాలజీని వినియోగించాలని వివరించారు. ప్రధానంగా భవన నిర్మాణ సామగ్రి విషయంలో లీకేజీలను అరికట్టే విధంగా మున్సిపల్, రెరా, పంచాయతీరాజ్, విద్యుత్, ఆర్థిక, వాణిజ్య పన్నుల శాఖల మధ్య ఏఐ సాయంతో సమన్వయం అవసరమన్నారు. భారీ భవనాలు, కాంట్రాక్టు పనులకు సంబంధించిన అనుమతుల దరఖాస్తు దశలోనే నిర్మాణ సామగ్రి అవసరాలను, అందుకు అనుగుణంగా పన్నుల అంచనాలను నమోదు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ జీఎస్టీలో ఏఐ వినియోగం ద్వారా వ్యాపారాలకు ఎలాంటి ఆటంకాలు, ఇబ్బందులు కలగకుండా ఉండాలని సూచించారు. ఈ డేటాతోపాటు మీ--సేవ, ఆరోగ్యశ్రీ, సీఎం రిలీఫ్ ఫండ్ వివరాలను కూడా సమీకృతం చేయడం ద్వారా పరిపాలనకు ఉపయోగపడేలా చూడాలన్నారు. ఈ భేటీలో సీఎం సలహాదారు కె. రామకృష్ణారావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, వాణిజ్య పన్నులు, ఎక్సైజ్ శాఖ కార్యదర్శి రఘునందన్‌రావు, ఎక్సైజ్ కమిషనర్ సి.హెచ్. హరికిరణ్, ముఖ్య పౌరసంబంధాల అధికారి (సీపీఆర్వో) గుర్రం మల్సూర్ పాల్గొన్నారు.

### ఎక్సైజ్‌లో కీలక సంస్కరణల కోసం సూచన

పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌లో భాగంగా ఎక్సైజ్ శాఖలో తీసుకురావాల్సిన కీలక సంస్కరణల గురించి అరవింద్ సుబ్రమణియన్ పలు సూచనలు చేశారు. ముఖ్యంగా బార్ అండ్ రెస్టారెంట్లలో విక్రయించే లిక్కర్‌పై వ్యాట్ విధించాలని (తద్వారా బార్లలో విక్రయించే లిక్కర్ ధరలు పెరుగుతాయి), బార్లు పెట్టుకోవడానికి ఆసక్తి ఉన్న వారు, సరఫరాదారులు, అన్ని రకాల బ్రాండ్‌లు తెలంగాణ మార్కెట్‌లోకి సులభంగా ప్రవేశించేలా నిబంధనల్లో మార్పులు తేవాలని సూచించారు. అలాగే లిక్కర్ ధరల నిర్ధారణ (పెంచడం లేదా తగ్గించడం) విధానం కూడా సులభతరంగా ఉండాలని.. ఎప్పటికప్పుడు లిక్కర్ సరఫరాదారులకు చెల్లింపులు జరపాలని సూచించారు. రాష్ట్ర బడ్జెట్‌తో పోలిస్తే దేశంలోని దాదాపు అన్ని రాష్ట్రాల కంటే తెలంగాణలో ఎక్కువగా ఎక్సైజ్ ఆదాయం ఉంటోందని.. అయితే క్రమంగా ఇతర రాష్ట్రాల్లో ఇది పెరుగుతోందని చెప్పారు. అదే సమయంలో జీఎస్‌డీపీ, సొంత పన్నుల ఆదాయంతో పోలిస్తే ఎక్సైజ్ ఆదాయం క్రమంగా తెలంగాణలో తగ్గుతోందని సీఎం రేవంత్, అధికారులకు అరవింద్ సుబ్రమణియన్ వివరించారు.

## సుస్థిర రవాణా వైపు అడుగులు

### యూఐటీపీ ఇండియా బస్ కాన్ఫరెన్స్‌లో ఆర్టీసీ ఎండీ



**హైదరాబాద్ :** వేగంగా పెరుగుతున్న పట్టణ జనాభాకు అనుగుణంగా పర్యావరణ అనుకూల, అధునాతన సాంకేతిక ఆధారిత బస్సు రవాణా వ్యవస్థను అందుబాటులోకి తీసుకొస్తున్నట్టు ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి తెలిపారు. ఢిల్లీలో రెండ్రోజులుగా నిర్వహించిన 'యూఐటీపీ ఇండియా బస్ కాన్ఫరెన్స్-2026'లో ఆయన కన్వీనర్ హోదాలో మాట్లాడారు. ఎలక్ట్రిక్ బస్సుల నిర్వహణ, చార్జింగ్ సదుపాయాలు, డిజిటల్ చెల్లింపులపై ఈ సదస్సు రోడ్ మ్యాప్‌ను ఆవిష్కరించిందని అన్నారు. టీజీఎస్ ఆర్టీసీని ప్రజలకు మరింత చేరువ చేయడంతోపాటు ఆర్థికంగా, నిర్వహణపరంగా బలోపేతం చేసేందుకు చేపడుతున్న విప్లవాత్మక నిర్ణయాలను సంస్థ ఎండీ తన ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.

# మియాపూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (SIR)పై అవగాహన సమావేశం





**ఆగస్టు 10లోగా ఎన్యుమరేషన్ ఫారాలు తప్పనిసరిగా బీఎల్ఓలకు అందజేయాలి**

**ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో నమోదయ్యేలా సమిష్టిగా కృషి చేయాలి**

**ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైన హక్కు: పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ**

**మియాపూర్, ఆగస్టు 7 (తెలుగుజ్యోతి):**

మియాపూర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంపై అవగాహన, సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పాల్గొని నాయకులు, అధికారులతో సమీక్ష నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్, హమీద్ పటేల్, నార్నె శ్రీనివాసరావు, ఉప్పలపాటి శ్రీకాంత్, సీనియర్ నాయకుడు రఘునాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.సమావేశంలో ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. ఎన్యుమరేషన్ ఫారాలను పూర్తి వివరాలతో నింపి సంతకం చేసి ఆగస్టు 10లోగా తప్పనిసరిగా బూత్ లెవల్ ఆఫీసర్ (బీఎల్ఓ)కు అందజేయాలని సూచించారు.ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించి ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో నమోదయ్యేలా నాయకులు, కార్యకర్తలు, స్వచ్ఛంద సంస్థలు, యువత, కాలనీ సంక్షేమ సంఘాలు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఫారాలు నింపి బీఎల్ఓలకు తిరిగి అందజేసిన వారికే ఓటరు జాబితాలో పేరు కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఓటరు జాబితా సవరణ పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్న ఆయన, ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ఎలాంటి పొరపాట్లు లేకుండా పారదర్శకంగా, వేగవంతంగా ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న బీఎల్ఓలు, సిబ్బంది సేవలను అభినందించారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైన హక్కు అని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటు నమోదు చేసుకోవాలని ఆరెకపూడి గాంధీ అన్నారు. ఫారం సమర్పించిన తర్వాత బీఎల్ఓ నుంచి అక్‌నాలెడ్జ్‌మెంట్ తప్పనిసరిగా తీసుకోవాలని, సమర్పించిన ఫారం, పత్రాల ప్రతులను భద్రంగా ఉంచుకోవాలని సూచించారు.అలాగే ముసాయిదా ఓటరు జాబితా అనంతరం అవసరమైతే ఎన్నికల సంఘం సూచించిన గుర్తింపు పత్రాలను సమర్పించాలని, సోషల్ మీడియాలో వచ్చే పుకార్లను నమ్మకుండా అధికారిక సమాచారాన్నే విశ్వసించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# టెక్నో, ఒలింపియాడ్, ఇంటర్నేషనల్ పేర్లపై విద్యశాఖ నిఘా



**హైదరాబాద్ :** మీరుండే ఏరియాలోనో, ఊర్లోనో ఉండే ప్రైవేటు స్కూల్స్ పేర్లను ఎప్పుడైనా గమనించారా..? కచ్చితంగా ప్రైవేట్ స్కూల్ పేర్లలో ఇంటర్నేషనల్, టెక్నో, ఒలింపియాడ్, టాలెంట్ వంటి పదాలు కనిపిస్తాయి. అయితే అటువంటి పదాలను స్కూల్ నేమ్ బోర్డులో వాడొద్దనే రూల్ ఉందనే విషయం తెలుసా..? అటువంటి పేర్లు ఉపయోగించరాదని రాష్ట్ర ప్రభుత్వం 2009లో జారీ చేసిన జీవో నెం.91 స్పష్టంగా పేర్కొన్నప్పటికీ.. చాలా జిల్లాల్లో ఇప్పటికీ వందలాది పాఠశాలలు ఈ నిబంధనను ఉల్లంఘిస్తున్నట్లు తేలింది. ప్రభుత్వం నిషేధించిన ఈ పేర్లను కొనసాగిస్తూ కొన్ని విద్యాసంస్థలు తల్లిదండ్రులను ఆకర్షిస్తున్నాయనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.పాఠశాల విద్యాశాఖ అధికారిక డేటాబేస్ ఆధారంగా నిర్వహించిన విశ్లేషణ ప్రకారం.. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లోని మొత్తం 3,697 పాఠశాలల్లో కనీసం 601 స్కూల్స్ అంటే దాదాపు 16.3 శాతం విద్యాసంస్థలు, నిషేధిత పదాల్లో ఒకటి లేదా అంతకంటే ఎక్కువ పదాలను తమ పేర్లలో కొనసాగిస్తున్నాయని తేలింది. వీటిలో అత్యధికంగా మోడల్ అనే పదం 210 పాఠశాలల పేర్లలో ఉండగా.. టాలెంట్ 73, ఇంటర్నేషనల్ 72 పాఠశాలల పేర్లలో కనిపించింది. అదనంగా కాన్సెప్ట్, ఎక్సలెన్స్, బ్రిలియంట్, క్రియేటివ్ వంటి పదాలు కూడా విస్తృతంగా వినియోగంలో ఉన్నట్లు గుర్తించారు.2009లో జారీ చేసిన జీవో-91 ప్రకారం.. ఇటువంటి పేర్లు పాఠశాలలు పెట్టుకుంటే ఇతర సంస్థల కంటే మెరుగైన విద్య అందిస్తున్నాయనే తప్పుడు అభిప్రాయాన్ని తల్లిదండ్రుల్లో కలిగిస్తాయని ప్రభుత్వం పేర్కొంది. ఈ పేర్లను ఆధారంగా చేసుకుని అధిక ఫీజులు వసూలు చేసే అవకాశం ఉందన్న కారణంతో ఈ నిబంధన తీసుకొచ్చారు. అయినప్పటికీ దాదాపు 17 సంవత్సరాలు గడిచినా ఆ ఉత్తర్వుల అమలు పూర్తిస్థాయిలో జరగలేదని ఈ గణాంకాలు సూచిస్తున్నాయి. విద్యావేత్తలు ఈ ధోరణిపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ తరహా పేర్లు విద్యా నాణ్యతకు కొలమానం కావని, కేవలం తల్లిదండ్రులను ఆకర్షించేందుకు ఉపయోగించే మార్కెటింగ్ వ్యూహాలేనని మాజీ జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్‌పర్సన్ డాక్టర్ శాంతా సిన్హా పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో విద్య కూడా ఒక వస్తువులా మారిపోయిందని, పిల్లలకు మంచి విద్య అందించాలనే తల్లిదండ్రుల ఆకాంక్షను కొందరు విద్యాసంస్థలు బ్రాండింగ్ ద్వారా వినియోగించుకుంటున్నారని ఆమె వ్యాఖ్యానించారు.తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మేనేజ్‌మెంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వై శేఖర్ రావు కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఇంటర్నేషనల్, మోడల్, టెక్నో వంటి పదాలను చూసి చాలా మంది తల్లిదండ్రులు ఆ పాఠశాలలు మెరుగైన విద్య అందిస్తాయని భావిస్తున్నారని, కొందరు యాజమాన్యాలు ఈ అభిప్రాయాన్ని మార్కెటింగ్ సాధనంగా ఉపయోగిస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వులు ఉన్నప్పటికీ వాటి అమలులో నిర్లక్ష్యం కనిపిస్తోందని, నిబంధనలను కచ్చితంగా అమలు చేయాల్సిన అవసరం ఉందని అంటున్నారు.ఈ విషయంపై హైదరాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. యాదయ్య స్పందిస్తూ.. రెండు సంవత్సరాల క్రితం నిబంధనలను ఉల్లంఘించిన పలు పాఠశాలలకు నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. ఆ తర్వాత కొన్ని విద్యాసంస్థలు తమ పేర్లను మార్చుకున్నాయని..ప్రస్తుతం కొత్తగా గుర్తింపు కోసం వచ్చే పాఠశాలలకు నిషేధిత పదాలతో పేర్లకు అనుమతి ఇవ్వడం లేదని చెప్పారు. ఇదిలా ఉండగా, కొందరు తల్లిదండ్రులు కూడా పాఠశాల పేర్లు తమ నిర్ణయాన్ని ప్రభావితం చేస్తున్నాయని అంగీకరిస్తున్నారు. ఇంటర్నేషనల్, టెక్నో వంటి పదాలు కనిపిస్తే అక్కడ మెరుగైన పాఠ్యాంశాలు, ఆధునిక సౌకర్యాలు ఉంటాయని చాలామంది భావిస్తారని చెబుతున్నారు.మరోవైపు ప్రైవేటు స్కూల్స్ యాజమాన్య సంఘం అధ్యక్షుడు ప్రవీణ్ రాజు మాత్రం కేంబ్రిడ్జ్ లేదా ఐబీ సిలబస్ బోధించే పాఠశాలలు ఇంటర్నేషనల్ అనే పదాన్ని ఉపయోగించడంలో తప్పు లేదని అభిప్రాయపడ్డారు. అయితే కేవలం పేరు ఆధారంగా కాకుండా పాఠశాల బోధనా ప్రమాణాలు, మౌలిక సదుపాయాలు, అధ్యాపకుల నాణ్యత, విద్యార్థుల ఫలితాలు వంటి అంశాలను పరిశీలించిన తర్వాతే తల్లిదండ్రులు నిర్ణయం తీసుకోవాలని విద్యావేత్తలు సూచిస్తున్నారు.

# తెలంగాణలో నిలిచిపోనున్న యాప్ ఆధారిత సేవలు..

**హైదరాబాద్ :** తెలంగాణలో యాప్ ఆధారిత వాహన, ఫుడ్ డెలివరీ సేవలకు శనివారం నుంచి బ్రేక్ పడనుంది. ఓలా, ఉబర్, ర్యాపిడో వంటి క్యాబ్ సర్వీసులతో పాటు స్విగ్గీ, జొమాటో, జెప్టో వంటి ఫుడ్ డెలివరీ సేవలు రాష్ట్రవ్యాప్తంగా నిలిచిపోనున్నాయి. ఆగస్టు 8 నుంచి నిరవధిక సమ్మెకు దిగుతున్నట్లు గిగ్ వర్కర్ల 'జాయింట్ యాక్షన్ కమిటీ' (జేఏసీ) ప్రకటించింది. హైదరాబాద్ నాంపల్లిలోని గిగ్ ఆఫీసులో సమావేశమైన 16 సంఘాల ప్రతినిధులు ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు.తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినా సరైన స్పందన లేకపోవడంతోనే సమ్మెకు దిగుతున్నట్లు జేఏసీ నేతలు స్పష్టం చేశారు. గిగ్ వర్కర్ల కోసం ప్రత్యేకంగా సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, తెలంగాణ గిగ్, ప్లాట్‌ఫారం వర్కర్స్ రూల్స్‌ను అమలు చేయాలని వారు ప్రధానంగా డిమాండ్ చేస్తున్నారు. యాప్ ఆధారిత రవాణా సేవలకు కనీస ఛార్జీ, కిలోమీటర్‌కు, నిమిషానికి న్యాయపరమైన ఛార్జీలను నోటిఫై చేయాలని కోరుతున్నారు. మోటార్ వెహికల్ అగ్రిగేటర్ మార్గదర్శకాలకు అనుగుణంగా కనీస ఛార్జీలు నిర్ణయించి, డ్రైవర్లు, డెలివరీ సిబ్బందికి స్థిరమైన ఆదాయం లభించేలా చూడాలని విజ్ఞప్తి చేస్తున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమతో సమావేశమై పలు హామీలు ఇచ్చారని, వాటిని ఇంతవరకు నెరవేర్చలేదని జేఏసీ నేతలు గుర్తు చేస్తున్నారు. గిగ్ వర్కర్ల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయడంతో పాటు, ప్రభుత్వ ఆధ్వర్యంలోనే ప్రత్యేక యాప్‌ను తీసుకొస్తామని సీఎం హామీ ఇచ్చారని, కానీ ఆ హామీలు అమలుకు నోచుకోలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. యాప్ సంస్థలు అమలు చేస్తున్న అన్యాయమైన ఛార్జీల వల్ల తమ ఆదాయం గణనీయంగా తగ్గిపోయిందని, అందుకే సమ్మె తప్ప మరో మార్గం లేదని వారు స్పష్టం చేశారు.రాష్ట్రవ్యాప్తంగా 16 సంఘాలు ఈ సమ్మెలో పాల్గొంటున్నాయని, ప్రజలు తమకు సహకరించాలని వారు కోరుతున్నారు. ఈ సమ్మెతో ముఖ్యంగా హైదరాబాద్ నగరంలో ప్రయాణికులు, ఫుడ్ డెలివరీ సేవలపై ఆధారపడిన వారు ఇబ్బందులు పడే అవకాశం ఉంది.

## బిగురువుల పట్ల గౌరవం.. భావితరాలకు స్ఫూర్తి



**బిసారంగి మ్యూజిక్ అకాడమీ అధ్యక్షురాలు కే. సుప్రియ చక్రవర్తి ఆధ్వర్యంలో ఘనంగా గురుపూర్ణిమ మహోత్సవం--2026**

**హైదరాబాద్, ఆగస్టు 07 (తెలుగు జ్యోతి ప్రతినిధి)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతోతెలంగాణ సారస్వత పరిషత్, బొగ్గులకుంట,, హైదరాబాద్.నందు గురువు ప్రాధాన్యాన్ని భావితరాలకు తెలియజేయాలనే ఉద్దేశంతో సారంగి మ్యూజిక్ అకాడమీ అధ్యక్షురాలు కే. సుప్రియ చక్రవర్తి ఆధ్వర్యంలో గురుపూర్ణిమ మహోత్సవం--2026ను ఘనంగా నిర్వహించారు. గురువుల పట్ల గౌరవం, కృతజ్ఞత, సేవాభావం వంటి విలువలను విద్యార్థుల్లో పెంపొందించడమే కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని ఆమె తెలిపారు.ఈ సందర్భంగా కే. సుప్రియ చక్రవర్తి మాట్లాడుతూ.. "గురుపూర్ణిమ వేడుకలను నిర్వహించడానికి ప్రధాన కారణం భావితరాలకు గురువు యొక్క ప్రాధాన్యతను తెలియజేయడమే. నా పిల్లలుగా భావించే నా విద్యార్థులు భవిష్యత్తులో జీవితంలో గురువు స్థానం ఎంత గొప్పదో తెలుసుకోవాలి. గురువులను ఎలా గౌరవించాలి, వారి పట్ల ఎంత కృతజ్ఞతతో ఉండాలి అనే విషయాలను రానున్న తరాలు అర్థం చేసుకోవాలనే చిన్న ప్రయత్నంతో ఈ యజ్ఞాన్ని ప్రారంభించాను" అని పేర్కొన్నారు.ప్రస్తుత తరంలో విద్యార్థులు ఆధునిక విద్యతో పాటు విలువలు, సంస్కారం, గురువుల పట్ల గౌరవం కూడా నేర్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. గురువుల పట్ల సేవాభావం, అంకితభావం, కృతజ్ఞత వంటి లక్షణాలను చిన్ననాటి నుంచే అలవర్చుకుంటే సమాజానికి బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగగలరని చెప్పారు.గురువు కేవలం విద్యను బోధించే వ్యక్తి మాత్రమే కాదని, విద్యార్థి జీవితానికి దిశానిర్దేశం చేసే మార్గదర్శి అని సుప్రియ చక్రవర్తి పేర్కొన్నారు. గురువుల సేవలను గుర్తుచేసుకుంటూ వారికి గౌరవం అందించడం భారతీయ సంస్కృతిలో గొప్ప సంప్రదాయమని తెలిపారు.గురుపూర్ణిమ సందర్భంగా సారంగి మ్యూజిక్ అకాడమీ విద్యార్థులు, గురువులు, సంగీతాభిమానులు పాల్గొని గురువులకు కృతజ్ఞతలు తెలిపారు. గురు--శిష్య పరంపరను భవిష్యత్ తరాలకు అందించాలనే సంకల్పంతో ప్రతి ఏడాది మరింత విస్తృతంగా గురుపూర్ణిమ వేడుకలను నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు.ముఖ్య అతిథి : పి. విజయ్ బాబు మాజీ ఆర్టిఐ కమీషనర్, అధికార భాషా సంఘం అధ్యక్షులుసభాధ్యక్షులు గా శ్రీ లంక లక్ష్మీనారాయణ , అధ్యక్షులు, యువకళావాహిని సభా ప్రారంభకులు జి. వసుంధర డిప్యూటీ డైరెక్టర్, జిల్లా ట్రెజరీ ఆఫీస్, హైదరాబాద్.విశిష్ట అతిథులు గా కుసుమ భోగరాజు గారు, అధ్యక్షులు, కె.కె.ఆర్. ఎం. ట్రస్ట్, హైదరాబాద్. జి. సుధీర్ , హెచ్ఎంటీవీ న్యూస్ ఛానల్, ప్రోగ్రామ్స్ డైరెక్టర్ (మాట పాట, నాదోపాసన, దివ్యధామం) స్వాతి భాగవతుల నాట్య కళాకారిణి, పారిశ్రామికవేత్త సత్కార గ్రహీతలు అరవపల్లి శ్రీదేవి ప్రముఖ శాస్త్రీయ లలిత సంగీత విద్వాంసురాలు, సంగీత రంగం, మంథా శ్రీనివాస్ ,ప్రముఖ శాస్త్రీయ సంగీత విద్వాంసులు సంగీత గురువులు నాట్య రంగం సంగీత రంగం ఎస్.టి.పి. లక్ష్మీస్వరూప ప్రముఖ కూచిపూడి విద్వాంసురాలు, నాట్యరంగం కలనూర్ శ్రీనివాసాచార్య గారు ప్రముఖ వయోలిన్ విద్వాన్, బహు వాద్య కళాకారులు, వాద్య మరియు వాయిద్య రంగం. దీనబాంధవ చారి ప్రముఖ రంగస్థల నటులు మరియు మిఠాయి ఆర్ట్స్ థియేటర్ వ్యవస్థాపకులు నాటక రంగంసాంస్కృతిక కార్యక్రమం "సుమధుర సుస్వరాల రాగమంజరి" కె. సుప్రియా చక్రవర్తి మరియు శిష్యబృందం సమర్పించే సంగీత విభావరి వయోలిన్ శ్రీ కల్మనూర్ శ్రీనివాసాచార్య తబలా శ్రీ సుర జగన్ దత్తు రెడ్డికీబోర్డ్ రాజేశ్వరరావు మృదంగం: శ్రీ సుసర్ల శర్మకె. సుప్రియా చక్రవర్తి అధ్యక్షురాలు, సారంగీ మ్యూజిక్ అకాడమీ

## బరి తెగించిన విద్యాసంస్థలు

**హైదరాబాద్ :** ఇది మామూలు మోసం కాదు. వాళ్లు మామూలు వ్యక్తులు కాదు. చేసిన పన్నాగం అంతకుమించిన స్థాయిలో ఉంది. వాళ్ళు ఏకంగా హైడ్రా రంగనాథ్ కే టోపీ పెట్టారు. హైదరాబాద్ నగరంలో ఆక్రమణలు లేకుండా చూడాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైడ్రా అనే వ్యవస్థను ఏర్పాటు చేసింది.. దీని ద్వారా చెరువులను.. కుంటలను.. నాలాలాను కాపాడే ప్రయత్నం చేస్తోంది. ఈ నేపథ్యంలో హైడ్రా వ్యవస్థ అత్యంత దూకుడుగా పని చేస్తోంది. ఇది మామూలు మోసం కాదు. వాళ్లు మామూలు వ్యక్తులు కాదు. చేసిన పన్నాగం అంతకుమించిన స్థాయిలో ఉంది. వాళ్ళు ఏకంగా హైడ్రా రంగనాథ్ కే టోపీ పెట్టారు. హైదరాబాద్ నగరంలో ఆక్రమణలు లేకుండా చూడాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైడ్రా అనే వ్యవస్థను ఏర్పాటు చేసింది.. దీని ద్వారా చెరువులను.. కుంటలను.. నాలాలాను కాపాడే ప్రయత్నం చేస్తోంది. ఈ నేపథ్యంలో హైడ్రా వ్యవస్థ అత్యంత దూకుడుగా పని చేస్తోంది. హైడ్రా కమిషనర్ గా రంగనాథ్ ఆక్రమణల విషయంలో ఉక్కు పాదం మోపుతున్నారు. ఏ మాత్రం దాన్ని కడుగు వేయకుండా ఆక్రమణలను పడగొడుతున్నారు. చెరువులను కాపాడుతున్నారు. ప్రకృతి వనరులను సంరక్షిస్తున్నారు.హైడ్రా రంగనాథ్ చేస్తున్న మంచి పనులను కొంతమంది జీర్ణించుకోలేకపోతున్నారు. అక్రమార్కులు కోర్టులలో పిటిషన్లు దాఖలు చేసి.. ఆయన కాళ్లల్లో కట్టెలు పెడుతున్నారు. ప్రభుత్వ లక్ష్యం మీద నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారు. అక్రమార్కుల వ్యవహార శైలి ఇలా ఉంటే.. కార్పొరేట్ కాలేజీ నిర్వాహకుల తీరు మరో విధంగా ఉంది. వీరు ఏకంగా ఫైర్ ఎన్ఓసిపై రంగనాథ్ కే టోపీ పెట్టారు. సంతకాలు ఫోర్జరీ చేశారు. ఏకంగా ఇంటర్ బోర్డుకు సబ్మిట్ చేశారు. అధికారులు సంతకం ఫోర్జరీ జరిగిందని విచారణలో గుర్తించారు. ఆ ఎనిమిది కాలేజీలకు సంబంధించిన గుర్తింపును రద్దు చేయాలని ఇంటర్ బోర్డుకు ఇప్పటికే ఫిర్యాదు అందింది. హైడ్రా అడిషనల్ డైరెక్టర్ 8 కాలేజీ ల మీద లేక్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.
బర్కత్పురా ప్రాంతానికి చెందిన హైందవి జూనియర్ కాలేజీ.. ఎస్ ఆర్ నగర్ కు చెందిన రేసోనన్స్ జూనియర్ కాలేజీ.. మెహదీపట్నం కి చెందిన ప్రియాంక జూనియర్ కాలేజీ.. విద్యానగర్ ప్రాంతానికి చెందిన మదర్స్ గర్ల్స్ జూనియర్ కాలేజీ.. చాంద్రాయణ గుట్ట ప్రాంతానికి చెందిన శ్రీ చైతన్య జూనియర్ కాలేజీ.. చిక్కడపల్లికి చెందిన న్యూ ఎరా కాలేజీ.. శివరాంపల్లికి చెందిన షాహీన్ జూనియర్ కాలేజీ.. తెల్లాపూర్ ప్రాంతానికి చెందిన వశిష్ట జూనియర్ కాలేజీ నిర్వాహకుల మీద పోలీసులు కేసు నమోదు చేశారు. ఇంకా 60 కాలేజీల ఎన్ఓసి లను కూడా స్క్రూట్ ని చేస్తున్నట్టు పోలీసు అధికారులు ప్రకటించారు.హైదరాబాద్ నగరంలో ఫైర్ ఎన్ఓసి జారీ చేసే విషయంలో హైడ్రా అత్యంత కఠినంగా వ్యవహరిస్తోంది. అన్ని నిబంధనలు పాటించిన కాలేజీలకు మాత్రమే ఎన్వోసీ ఇస్తోంది. కాలేజీ గుర్తింపు రద్దు అవుతుంది. అందువల్లే కాలేజీ యాజమాన్యాలు ఈ దుర్మార్గానికి పాల్పడ్డాయి. హైడ్రా రంగనాథ్ కు ఏకంగా టోపీ పెట్టిన ఈ కాలేజీ యాజమాన్యాల మీద కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఈ కాలేజీ యాజమాన్యాల మీద ఇప్పటికే పోలీసులు కేసులు నమోదు చేశారు. వారిపై కఠిన చర్యలు తీసుకోవడానికి ఉపక్రమిస్తున్నారు.

Printer, publisher and Owned by DUVVALA SHEKAR YADAV, Published from PLOT NO, 427, H NO 6-1-4, PRASHANTH NAGAR, MIYAPUR, HYDERABAD, TELANGANA - 500049.
Printed from NALIVELI EXPRESS, MAIN ROAD, PATTIKONDA, KURNOOL, ANDHRA PRADESH - 518380. Editor: DUVVALA SHEKAR YADAV, PRGI NO TGTEL/25/A2223